# నేటిధాత్రి

TELUGU DAILY

నిష్పక్షపాత వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

మంగళవారం 25-06-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 71 రూ॥ 6.00


"సో" "లో" కుమార్..ల ఘనకార్యం?

BIG BREAKING

త్వరలో మీ "నేటిధాత్రి"లో సెన్సేషనల్ స్టోరీ

# "భూముల చెర" "నిబంధనలు పాతర"! ఎపిసోడ్-2

EFFECT నేటిధాత్రి ఎఫెక్ట్






## శ్మశానంలో ఇండ్లేమిటిరా!

## "మీ దుంపల్తెగ"!!



### సర్వే నెంబర్ "327 పైకి" లో అనే పదంతో

## 3000 కోట్ల "భూ" కుంభకోణం!

- శ్మశానం కూడా వదలరా! సమాధులు తవ్వేస్తారా!
- అధికారులొచ్చారు! కూల్చినట్లు నటించారు!
- నాలుగు రేకులు తొలగించి మమ అనిపించారు!
- రియల్ వ్యాపారులకు కొమ్ము కాస్తున్నవారెవరు!
- కాసుల కక్కుర్తి కోసం దిగజారుతున్న వారెవరు?
- "శ్మశాన వాటిక ఆక్రమణకు సహకరించిన వారెవరు?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




- "సిఎంవో" ఆదేశాలనే ధిక్కరిస్తున్నవారెవరు?
- "సిఎంవో" ఆదేశాలు బుట్ట దాఖలు చేస్తున్నారు.
- రియల్ వ్యాపారులకే సహకరిస్తున్నారు.
- అమ్మవారి గుడి స్థలంలో ఇదే చేస్తున్నారు. అక్కడ కూడా రియల్ కే లొంగిపోతున్నారు.



- గుడి స్థలం పార్క్‌గా మారుస్తుంటే గుడ్లప్పగించి చూస్తున్నారు.
- ప్రభుత్వ స్థలాలు ప్రైవేటు పరానికి సహకరిస్తున్నారు.
- పాపం మూటగట్టుకుంటారు.
- ముడుపులు కోసం ఆశపడుతున్నారు.
- అమ్మ వారి పూజలకే స్థలం లేకుండా చేస్తున్నారు.

## 7వందల ఏళ్లుగా సాగుతున్న జాతరకు జాగ లేకుండా చేస్తున్నారు.

## అమ్మ వారికి బోనాలు సమర్పించేందుకు స్థలం లేకుండా చేశారు.

హైదరాబాద్,నేటిధాత్రి:

మీ దుంపల్‌తెగ...ఇదేం దిక్కుమాలిన వ్యాపారం..రా నాయనా? స్మశానాలను కూడా వదలరా? అక్కడ కూడా ఆత్మలకు ప్రశాంతత లేకుండా చేస్తారా? అక్కడ బిల్డింగులు కట్టి, ఆ కుటుంబాలతో దెయ్యాలను కుటుంబ సభ్యులు చేస్తారా? ఎక్కద దాపురించారురా? వ్యాపారం పేరుతో ఏదైనా చేస్తారా? సంపాదన కోసం ఆత్మలను కూడా వాడుకుంటారా? ఇంత దిక్కుమాలిన వ్యాపారం ఎదీ వుండదేమో? ఎక్కడా వుండదేమో? వ్యాపారం అంటే రియల్ వ్యాపారం తప్ప తెలంగాణలో మరొకటి కనిపించడం లేదు. రియల్ వ్యాపారం అంటే కబ్జాలు లేకుండా ఎక్కడా వ్యాపారం సాగడం లేదంటే అతిశయోక్తి కాదు. అందులోనూ అసైన్డ్ ల్యాండ్‌లు వదిలిపెట్టరు. చెరువు శిఖాలను వదిలేయరు. ఆఖరుకు చెరువులనే వదిలేయడం లేదు. అని నిన్నటిదాక చెప్పుకునేవాళ్లు. కాని ఇప్పుడు రియల్ వ్యాపారంలోకి శ్మశానాలు కూడా చేరిపోయాయి. ఊరన్న తర్వాత స్మశానం వుండాలి. పట్నమన్న తర్వాత వైకుంఠ దామాలు కనిపించాలి. కాని వాటిని కనిపించకుండా చేయడమే రియల్ వ్యాపారంలో ఒక భాగమైపోయింది. ఒకప్పుడు స్మశాన వాటికల ముందునుంచి వెళ్లాలంటేనే జనం భయపడేవారు. అలాంటి ప్రజలను ఏకంగా వారికి తెలియకుండా, మోసం చేస్తూ స్మశానాలును కబ్జాపెట్టేవాళ్లు, వాటి ఆనవాళ్లు లేకుండా చేసిన అంతస్థులు కట్టేస్తున్నారు. దర్జాగా అమ్మేస్తున్నారు. కొనుకున్నవారికి ముందు తెలికపోయినా, తర్వాత తెలిసినా చేసేదేమీ వుండదు. మోసమోయిన తర్వాత మొర ఎవరూ ఆలకించరు.

### ఇంతకీ ఏం జరిగింది:

అది షేక్ పేట..ఓ ముప్పై ఎకరాల ప్రభుత్వ స్థలం. దానిని ఆనుకొని కొన్ని శతాబ్దాలుగా స్మశాన వాటిక వుంది. అనాదిగా అక్కడ చనిపోయిన వారి దహన సంస్కారాలు చేస్తుంటారు. సమాధాలు నిర్మించారు. సంప్రదాయాల ప్రకారం అక్కడ సమాధులు వున్నవారి బంధువులు ఏటా అక్కడికి చేరుకొని వారి ఆత్మలకు శాంతి చేకూర్చుతుంటారు. వారి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటారు. ఆ కుటుంబ సభ్యులు లేని లోటును అలా తీర్చుకుంటారు. కాని ఇప్పుడు వారికి ఆ అవకాశం కూడా లేకుండా సుమారు రెండు లక్షలకు పైగా జనాలు నివాసముండే షేక్ పేట ప్రాంతంలో వున్న ఏకైక స్మశాన వాటికను కబ్జారాయుళ్లు ఆక్రమించేసుకున్నారు. అందుకు ప్రభుత్వ పెద్దలు సహకరించారు. అధికారులు అండగా నిలిచారు. అక్రమమైనా అన్ని అనుమతులిచ్చారు. దగ్గరుండి అన్ని సౌకర్యాలు చూసుకున్నారు. కాగితాలు చేతిలోపెట్టి సాగనంపారు. ఇక కబ్జా చేసిన వాళ్లు ఊరుకుంటారా? రాత్రికి రాత్రి ఆ స్థలం చుట్టూ రేకులు ఏర్పాటు చేశారు. లోపల సమాధులు తవ్వే కార్యక్రమం పెట్టుకున్నారు. ఈ విషయం ఆనోట ఈనోట ప్రచారం జరిగింది. కొంత మంది స్థానికులు నేటిధాత్రికి సమాచారం అందించారు. దాంతో నేటిధాత్రి సమాచార సేకరణ చేపడితే విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. ఒక రకంగా స్మశానం అంటే

8 లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాతంగా వార్తలు నిజమైన వాస్తవం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మంగళవారం 25-06-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 71 రూ॥ 6.00

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి ధన్యవాదాలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాజ్యసభలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు కేసీఆర్ ని ఎంపీ రవిచంద్ర సోమవారం సాయంత్రం ఎర్రవల్లి లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు



## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ అగ్రనేతలో చర్చ కోసం ఎదురుచూపు
- సీఎం వెంట మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క
- మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ మార్పుపై ఊహాగానాలు

3 లో





ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# ఖాజా మాయామశ్చీంద్ర!

## ఖజానా మళ్ళీ ఖాజాకేనా!

- ఫిల్మ్ నగర్ సొసైటీలో ఖాజాను ఎదుర్కొనే వాళ్లే లేరా!
- 34 ఏళ్లుగా ఖాజానేనా!
- ఖాజాను మించిన సమర్థులు లేరా!
- ఖాజా బెదిరింపులకు భయపడుతున్నారా!
- ఖాజా ఇచ్చే వాటికి ఆశపడుతున్నారా!

**త్వరలో మీ "నేటిధాత్రి"లో**



## వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

- గత పదేళ్ల అనుభవం..సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ
- 140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా
- రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా
- విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి
- పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు

3 లో



3 లో

## ప్రోటెం స్పీకర్ ఎంపికలో నిబంధనలు బేఖాతర్

పార్లమెంట్ ముందు ఇండియాకూటమి సభ్యుల నిరసన



## లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

- కార్యక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తృహరి
- కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం
- తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ
- తదుపరి మంత్రులు రాజ్‌నాథ్,అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు
- రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు ప్రకటన

3 లో

## కేంద్రం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారుతోంది



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేంద్రం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారుతోంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయాలకు పొంతన లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. నీట్ పేపర్ లీకైనా.. కేంద్రం జులై 6 నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తుంది. ఎలాంటి కారణాలు చూపకుండా నీట్ పీజీ పరీక్ష వాయిదా వేశారు. వీటన్నింటికీ కారణం నేషనల్ డిజాస్టర్ అలయన్స్(ఎన్డీఏ) అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.జూన్ 4వ తేదీన నీట్ యూజీ పేపర్ లీక్ అయింది. జూన్ 19న యూజీసీ నెట్ ఎగ్జామ్‌ను క్యాన్సిల్ చేశారు. జూన్ 21న సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ ఎగ్జామ్‌ను వాయిదా వేశారు. జూన్ 22న చివరి నిమిషంలో నీట్ పీజీటీ ఎగ్జామ్‌ను వాయిదా వేశారని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి నియామకం
- విద్యుత్ శాఖ కమిషనర్‌గా రొనాల్డ్ రోస్





**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. ఒకేసారి 44 మంది అధికారులను ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేసింది. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా సుల్తానియాను నియమించింది. ఆయనకు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శిగా కూడా ఆయన

3 లో

## ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరగనివ్వం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మోసం చేశారు. కష్ట కాలంలో పార్టీని మోసం చేసి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరుగని

3 లో



## తెలుగులో ప్రమాణం చేసిన తెలుగు ఎంపీలు

కన్నడంలో కుమారస్వామి, ఒరియాలో ధర్మేంద్రలు ప్రమాణం

3 లో



## మెరుగైన వైద్యం అందించండి

నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను ఆదేశించిన : దామోదర్ రాజనర్సింహ

3 లో



## జగిత్యాల అభివృద్ధి కోసమే పార్టీ మారా

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల,నేటిధాత్రి:**
జగిత్యాల అభివృద్ధి కోసమే తాను బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఎమ్మెల్యే సంజయ్

3 లో

## ఉమ్మడి జిల్లాలో నేతల చేరికలపై సర్వత్రా ఉత్కంఠ

- అన్యూహ్యంగా పోచారం, సంజయ్‌లో చేరికలు
- సంజయ్ చేరికను జీర్ణించుకోలేకపోతున్న జీవన్ రెడ్డి

**నిజామాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. అనూహ్యంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరగా, తరవాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ రెండు కూడా ఊహించని ఘటనలు కావడంతో ఉమ్మడి నిజామాబాద్‌లో అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరికతో నేతల క్యూ



మొదలైంది. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్

3 లో



## బతికి ఉండగానే చంపేశారు

కలెక్టరేట్ భవనం ఎక్కి యువకుడి ఆత్మహత్యాయత్నం

**జనగామ,నేటిధాత్రి:**
జనగామ పట్టణంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. పసరమట్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింగరావు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. కలెక్టరేట్ భవనం ఎక్కి పురుగుల మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేశాడు. తాను బతికి ఉండగానే చనిపోయానంటూ తన భూమిని అధికారులు ఇతరులకు పట్టా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందు సేవించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా నర్సింగరావు పలుమార్లు కలెక్టరేట్ దగ్గర నిరసన తెలిపాడు. తన ఆవేదనను అధికారులు పట్టించుకోకపోవడంతో విసుగెత్తి ఇవాళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. పూర్తి సమాచారం అందవలసి ఉంది



3 లో

## మెగా డీఎస్సీ ప్రకటించాలి

రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట పట్టిన డీఎస్సీ అభ్యర్థులు

## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం

ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు - సమ్మిళిత అభివృద్ధి' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు వ్యాపారాల్లో తోడ్పాటునందిస్తామని తెలిపారు. వాళ్లు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తోందని శ్రీధర్‌బాబు చెప్పారు. అందులో మహిళా పారిశ్రామికవేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. పారిశ్రామిక విధానంలో భాగంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ఏర్పాటు చేస్తామన్నారు. ఓఆర్ఆర్ లోపల ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. రీజినల్



రింగ్ రోడ్డు పరిధిలో పరిశ్రమలు, మిగతా ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తామని శ్రీధర్‌బాబు వివరించారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

**జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి నియామకం**
**విద్యుత్ శాఖ కమిషనర్‌గా రొనాల్డ్ రోస్**

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. ఒకేసారి 44 మంది అధికారులను ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేసింది. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా సుల్తానియాను నియమించింది. ఆయనకు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శిగా కూడా ఆయన కొనసాగనున్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదలచేశారు. చేనేత, హస్తకళల ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్యను బదిలీ చేశారు. ఆమెకు హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన రొనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయనకు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు.
ఇక పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవసేనను కళాశాల, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పశు సంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక, ఉపాధి శిక్షణశాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్, అటవీ, పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమించారు. ఆయనకు టీపీటీఆర్ఐ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా ఉన్న రిజ్వీని వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ చేశారు. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డిని నియమించారు. దాసరి హరిచందనను రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా, హెచ్ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించారు.

**బదిలీ అయిన ఐఏఎస్‌ల జాబితా..**

-పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్
-కార్మిక, ఉపాధి శిక్షణశాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్
-యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్
-చేనేత, హస్తకళల ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్య
-హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా శైలజకు అదనపు బాధ్యతలు
-అటవీ, పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శిగా అహ్మద్ నదీమ్
-టీపీటీఆర్ఐ డీజీగా అహ్మద్ నదీమ్‌కు అదనపు బాధ్యతలు
-వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ ముఖ్యకార్యదర్శిగా రిజ్వీ
-జీఏడీ ముఖ్యకార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి
-హౌసింగ్, రిజిస్ట్రేషన్లు, స్టాంపులశాఖ ముఖ్యకార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రసాద్
-స్పోర్ట్స్ అథారిటీ ఎండీగా సోనీ బాలాదేవి
-రవాణాశాఖ కమిషనర్‌గా కే.ఇలంబరితి
-జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు
-జీహెచ్ఎంసీ, విజిలెన్స్, విపత్తు నిర్వహణ కమిషనర్‌గా రంగనాథ్
-హెచ్ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్
-జలమండలి ఎండీగా కే.అశోక్‌రెడ్డి
-జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా స్నేహా శబరి
-జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి
-జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా హెచ్‌కే. పాటిల్
-జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా అపూర్వ్ చౌహాన్
-జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా ఉపేందర్‌రెడ్డి
-కళాశాల, సాంకేతిక విద్యాశాఖల కమిషనర్‌గా శ్రీదేవసేన
-సెర్ప్ సీఈవోగా డీ.దివ్య
-ప్రజావాణి నోడల్ అధికారిగా దివ్యకు అదనపు బాధ్యతలు
-రోడ్లు, భవనాలశాఖ ప్రత్యేక కార్యదర్శిగా హరిచందన
-పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీగా ఎన్.ప్రకాశ్‌రెడ్డి
-ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా అలగ్‌వర్షిణి
-గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శిగా వీపీ గౌతమ్
-పురపాలక శాఖ డైరెక్టర్‌గా గౌతమ్‌కు అదనపు బాధ్యతలు
-ఉపాధి, శిక్షణ శాఖల డైరెక్టర్‌గా కృష్ణా ఆదిత్యకు అదనపు బాధ్యతలు
-ఐటీ ఉపకార్యదర్శిగా భవేష్ మిశ్రా
-కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శిగా జీ.రవి
-గ్రామీణాభివృద్ధి సీఈవోగా కే.నిఖిల
-ఉద్యానవన డైరెక్టర్‌గా యాస్మిన్ బాషా
-ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు
-ప్రొటోకాల్ డైరెక్టర్‌గా ఎస్.వెంకట్రావు
-వ్యవసాయ,సహకార సంయుక్త కార్యదర్శిగా జీ.ఉదయ్‌కుమార్
-పశుసంవర్ధకశాఖ డైరెక్టర్‌గా గోపికి అదనపు బాధ్యతలు
-ఫిషరీస్ డైరెక్టర్‌గా ప్రియాంక
-టూరిజం డైరెక్టర్‌గా ఇలా త్రిపాఠి
-రాష్ట్ర ఆర్థికసంఘం ఎండీగా కాత్యాయని దేవి
-పాఠశాల విద్యా డైరెక్టర్‌గా నర్సింహారెడ్డి
-సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా నర్సింహారెడ్డికి అదనపు బాధ్యతలు
-వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీగా సహదేవరావు
-ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా అభిషేక్ అగస్త్య
-భద్రాచలం ఐటీడీఏ పీవోగా రాహుల్
-మూసీ అభివృద్ధి జేఎండీగా గౌతమి
-టీజీ ఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నిఖిల్ చక్రవర్తి

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ అగ్రనేతలో చర్చ కోసం ఎదురుచూపు**
**సీఎం వెంట మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క**
**మంత్రివర్గ విసతరణ, పిసిసి చీఫ్ మార్పుపై ఊహాగానాలు**

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. ఆయన వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క ఉన్నారు. వీరితో వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ జత కలిశారు. ఆయన సోమవారం ఢిల్లీ వెళ్లారని సమాచారం. ముఖ్యనేతలంతా ఢిల్లీలో ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని, అలాగే పిసిసి చీఫ్‌ను మారుస్తారని అంటున్నారు. కొందరు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ఏమైనా పదవులు కట్టబెడతారా అన్నది కూడా ఆసక్తిగా మారింది. ఆ అంశంపై ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించే అవకాశం ఉంది. మంత్రి పదవి కోసం ఆశవాహులు చాలా మంది ఉన్నారు. ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస రెడ్డికి బెర్త్ ఖాయం అనే వార్తలు వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేసే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణ, పార్టీలో చేరికల గురించి హైకమాండ్‌తో సీఎం రేవంత్ కాంగ్రెస్ అగ్రనేతలతోచర్చిస్తారు. ఇటీవలే పోచారం శ్రీనివాస రెడ్డి, తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరారు. 20 మంది వరకు పార్టీలో చేరతారని కాంగ్రెస్ నేత



దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతోపాటు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పదవి ఈ నెల 27వ తేదీతో ముగియనుంది. కొత్త పీసీసీ చీఫ్ నియమించాల్సి ఉంది. సీఎం పదవితోపాటు పీసీసీ చీఫ్ పదవి ఒకరికే ఇవ్వరు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్.. పీసీసీ చీఫ్‌గా ఇన్నాళ్లూ కొనసాగారు. మరొకరికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చే ఛాన్స్ ఉంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం కేంద్రమంత్రులను సమయం కోరిందని తెలిసింది. విభజన హామీల అమలు, ఇతర అంశాల గురించి కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

## ఉమ్మడి జిల్లాలో నేతల చేరికలపై సర్వత్రా ఉత్కంఠ

**నిజామాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. అనూహ్యంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరగా, తరవాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ రెండు కూడా ఊహించని ఘటనలు కావడంతో ఉమ్మడి నిజామాబాద్‌లో అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరికతో నేతల క్యూ మొదలైంది. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే తనకు తెలియకుండానే సంజయ్ కుమార్‌ను పార్టీలో ఎలా చేర్చుకుంటారని సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహంతో ఉన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే జీవన్ రెడ్డి ఇంట్లో ముఖ్య నేతలు సమావేశం అయ్యారు. పార్టీలో సంజయ్ కుమార్ చేరిక అంశం గురించి చర్చించారు.
సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని జీవన్ రెడ్డి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీనియర్ అయిన తనకు తెలియకుండా ఎలా పార్టీలో చేర్చుకుంటారని జీవన్ రెడ్డి అంటున్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి సాయంత్రం హైదరాబాద్ వెళ్లి కాంగ్రెస పెద్దలను కలవాలని నిర్ణయించారు. తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. గత ఎన్నికల్లో జగిత్యాల నుంచి ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపిగా పోటీ చేసి ఓడిపోయారు. జగిత్యాలలో మరో కాంగ్రెస్ నేతకు అవకాశం లేకుండా డాక్టర్ సంజయ్ వ్యూహాత్మకంగా పార్టీలో చేరారని అంటున్నారు. జీవన్ రెడ్డిఎమ్మెల్యేగా గెలివుంటే మంత్రివర్గంలో తప్పకుండా చోటు లభించేది. జగిత్యాల నియోజకవర్గంలో జీవన్ రెడ్డికి మంచి పేరు ఉంది. వైఎస్ హయాంలో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా జీవన్ రెడ్డి పనిచేశారు. ఎమ్మెల్యేగా ఓడినా, కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపిగా నిలబెట్టింది. అయినా గెలవలేక పోయారు. దీంతో జగిత్యాలలో కొంత ఆయనకు మైనస్ అయిందని భావిస్తున్నారు. అయితే పోచారం మాత్రం తన తనయుడి రాజకీయ భవిష్యత్ కోసం పార్టీ మారారని చర్చించుకుంటున్నారు.

## బతికి ఉండగానే చంపేశారు

**కలెక్టరేట్ భవనం ఎక్కి యువకుడి ఆత్మహత్యాయత్నం**

**జనగామ,నేటిధాత్రి:**
జనగామ పట్టణంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. పసరమట్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింగరావు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. కలెక్టరేట్ భవనం ఎక్కి పురుగుల మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేశాడు. తాను బతికి ఉండగానే చనిపోయానంటూ తన భూమిని అధికారులు ఇతరులకు పట్టా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందు సేవించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా నర్సింగరావు పలుమార్లు కలెక్టరేట్ దగ్గర నిరసన తెలిపాడు. తన ఆవేదనను అధికారులు పట్టించుకోకపోవడంతో విసుగెత్తి ఇవాళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. పూర్తి సమాచారం అందవలసి ఉంది

## వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నామని, రేపటితో అత్యయిక పరిస్థితి 50 ఏళ్లు పూర్తివుతుందని, అత్యయిక పరిస్థితి ఒక మచ్చ అని, 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని మోడీ తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోడీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల పక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ పక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలని ప్రధాని హితవు పలికారు.

## ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరుగనివ్వం

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మోసం చేశారు. కష్ట కాలంలో పార్టీని మోసం చేసి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరుగనివ్వమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే సంజయ్ ఇంటిని ముట్టడించాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. దిష్టి బొమ్మలను తగులబెట్టారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యమంలో పాల్గొనకున్నా ఆయనకు కేసీఆర్ పిలిచి మరీ టికెట్ ఇచ్చారు. ఎమ్మెల్సీ కవిత చంటిపిల్లాడిలా అతడిని ఊరూరు తిప్పి ఎమ్మెల్యేగా గెలిపించారు. కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేసి జగిత్యాల ప్రజలను సంజయ్ మోసం చేశాడని మండిపడ్డారు. రూ.40 కోట్లు తీసుకొని కాంగ్రెస్‌లో చేరాడని ఆరోపించారు. అధికారం కోల్పోగానే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి పార్టీని వీడటం దారుణమన్నారు.
పోచారానికి కేసీఆర్ ఎంతో విలువ ఇచ్చారని గుర్తు చేశారు. వ్యక్తగత స్వార్థంతోనే పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆపాలన్నారు. ఎమ్మెల్యే సంజయ్ తన పదవికి రాజీనామా చేసి భేషరతుగా ప్రజలకు క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే జగిత్యాలలో తిరుగనివ్వమని హెచ్చరించారు.
ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు
జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి అన్ని విధాల లబ్ధిపొంది ఎమ్మెల్యేగా గెలిచాక వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ మారడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంజయ్ దిష్టిబొమ్మలను తగులబెట్టారు. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
కాగా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు నిరసనగా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి ఎలాంటి సమాచారం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి సంజయ్ కుమార్ ను పార్టీలో చేర్పించుకోవడం సరికాదని తెలిపారు. ఇక నుంచి కాంగ్రెస్ పార్టీ సాధారణ కార్యకర్తగానే కొనసాగుతానని ఒక ప్రకటనలో తెలిపారు. మరోవవైపు సంజయ్ చేరికపై కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆగ్రహంగా ఉన్నారు.

# తెలుగులో ప్రమాణం చేసిన తెలుగు ఎంపీలు

**కన్నడంలో కుమారస్వామి, ఒకియాలో ధర్మేంద్రలు ప్రమాణం**

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కొందరు మంత్రులు తమ మాతృభాషలో ఎంపిలుగా ప్రమాణం చేశారు. కర్నాకట మాజీ సిఎం, కేంద్రమంత్రి హెచ్‌డి కుమారస్వామి కన్నడంలో ప్రమాణం చేశారు. తరవాత మరో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒరియాలో ప్రమాణం చేశారు. ప్రహ్లాద్ జోషి సంస్కృతంలో ప్రమాణం చేశారు. ఇక కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్రమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన ఇవాళ పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణం చేశారు. శ్రీకాకుళం నుంచి మూడోసారి ఎంపీగా విజయం సాధించిన రామ్మోహన్ ఇప్పుడు తొలిసారి కేంద్రమంత్రి అయ్యారు. గతంలో రామ్మోహన్ నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు కూడా కేంద్రమంత్రిగా దేశానికి సేవలు అందించారు. ఉత్తరాంధ్రకు చెందిన మరో ఎంపీ సైకిల్‌పై పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. విజయనగరం నుంచి విజయం సాధించిన కిలిశెట్టి అప్పలనాయుడు తనకు సీటు ఇచ్చి పార్లమెంట్‌లో కూర్చోబెట్టిన సైకిల్‌పైనే లోక్‌సభ సమావేశాలకు హజరయ్యారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా ప్రమాణం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణం చేశారు. ప్రధాని మోదీతో ప్రమాణస్వీకారాలు ప్రారంభమ య్యాయి. ఆ తర్వాత కేంద్ర మంత్రుల ప్రమాణాలు కొనసాగాయి. రెండ్రోజుల పాటు ఎంపీలు సభలో ప్రమాణం చేయబోతున్నారు. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం.తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్ నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతిరాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు.
తొలుత ఏపీ ఎంపీలకు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. ఇక, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెదేపా ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు.

## మెగా డీఎస్సీ ప్రకటించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
మెగా డీఎస్సీ ప్రకటించాలని డీఎస్సీ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట పట్టారు. టీచర్ల ప్రమోషన్స్‌తో ఖాళీగా మిగిలిన పోస్టులను ఈ డీఎస్సీలో లోనే జత చేయాలని, పరీక్ష నెల రోజులు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ద్వారా 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు నిరుద్యోగులకు హామీ ఇచ్చింది.
ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం జారీ చేసిన 5,089 టీచర్ పోస్టులకు మరో 6 వేల పోస్టులు మాత్రమే కలిపి 11,062 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారని డీఎస్సీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు టీచర్ల బదిలీలు, ప్రమోషన్స్ ప్రక్రియ ముగింపు దశలో ఉన్నందున కొత్తగా ఏర్పడిన 15 వేల టీచర్ పోస్టులు ప్రస్తుత డీఎస్సీలోనే జత చేసి 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు.
డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో రద్దు చేసి ఆఫ్‌లైన్‌లో చేపట్టాలి. ఆగస్టులో పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. వివిధ లైబ్రరీ హాల్స్, స్టడీ సెంటర్స్ వద్ద అభ్యర్థులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అభ్యర్థులు హెచ్చరించారు.

## జగిత్యాల అభివృద్ధి కోసమే పార్టీ మారా



**జగిత్యాల,నేటిధాత్రి:**
జగిత్యాల అభివృద్ధి కోసమే తాను బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. అధికార పార్టీలో ఉంటే అభివృద్ధికి అవకాశాలు ఉంటాయని అన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. జగిత్యాల నూకపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులతో టెలికాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతుల కోసం రూ. 80 కోట్లు కావాలని నిధుల కేటాయింపు కొరకు సీఎంను కలసానని చెప్పారు. అప్పుడే ఆయన తనను పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. మౌలిక వసతులు నియోజకవర్గ అభివృద్ధి అవసరమయ్యే నిధులు విడుదల చేస్తానని చెప్పడంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. తన వ్యక్తిగత అవసరాలకే పార్టీ మారారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమ్మొద్దని సూచించారు సంజయ్ కుమార్.

# లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

- కార్యాక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తహరి
- కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం
- తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ
- తదుపరి మంత్రులు రాజ్‌నాథ్,అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు
- రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు ప్రకటన

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్యులు రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ సభ ముందుంచారు. అలాగే రాహుల్ గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనంతరం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు భర్తృహరితో రాష్ట్రపతిభవన్‌లో ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్రపతి ముర్ము ప్రమాణం చేయించారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోదీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నామినేటెడ్ ప్యానల్ స్పీకర్లు ప్రమాణం చేశారు. అయితే విపక్ష ఎంపిలు కొందరు ఇందుకు ముందుకు రాలేదు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేయించారు. మంత్రుల్లో తొలుత రాజ్‌నాథ్ సింగ్ తరవాత అమిత్ షా, గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు వరుసగా ప్రమాణం చేశారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించ నున్నారు. విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకు మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు.

## మెరుగైన వైద్యం అందించండి

**నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను ఆదేశించిన : దామోదర్ రాజనర్సింహ**

హైదరాబాద్,నేటిధాత్రి:
నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతలపల్లికి చెందిన గిరిజన మహిళ ఈశ్వరమ్మ(25)పై ఆమె బంధువులు పాశవికంగా దాడికి పాల్పడ్డ సంగతి తెలిసిందే. ఆమె ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఈశ్వరమ్మకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను ఆదేశించారు. ఈ మేరకు బీరప్పతో రాజనర్సింహ ఫోన్‌లో మాట్లాడారు.
ఈశ్వరమ్మ ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని మంత్రి ఆదేశించారు. ఆమె వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుదని మంత్రి స్పష్టం చేశారు. ఆమె కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని రాజనర్సింహ భరోసా ఇచ్చారు.
కాగా, ఈశ్వరమ్మ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈశ్వరమ్మ కుటుంబానికి 25 ఏండ్ల కింద ప్రభుత్వం ఇచ్చిన వ్యవసాయ భూమి, ఇంటి పత్రాలను వెంటనే వారి పేర చేయాలని అధికారులను కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

## ప్రోటెం స్పీకర్ ఎంపికలో నిబంధనలు బేఖాతర్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
పార్లమెంట్ ఆవరణలో ఇండియా కూటమి ఎంపీలు నిరసకు దిగారు . పార్లమెంట్ పాతభవనం నుంచి కొత్త భవనం వరకు ర్యాలీ తీశారు. ప్రొటెం స్పీకర్ ఎంపిక విషయంలో రూల్స్ పాటించలేదంటూ అభ్యంతరం తెలిపారు. రాజ్యాంగం కాపీలను చేతుల పట్టుకుని గాంధీ విగ్రహం దగ్గర కాసేపు నిరసన చేపట్టారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. మోదీ రాజ్యాంగానికి విలువ ఇవ్వడం లేదంటూ నినాదాలు చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా మోదీ పాలన సాగిస్తున్నారంట్యూ ÷ర్ అయ్యారు. అనంతరం రాహుల్ సహా కూటమి సభ్యులు లోక్ సభలోకి వెళ్లారు. మోదీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు



ప్రయత్నించారని..అందుకే ఇవాళ అన్ని పార్టీల నేతలు ఏకమై నిరసనలు తెలుపుతున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ రాజ్యాంగం ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇంకెంత కాలం మోదీ పదే పదే ఎమ్జుగ్గ÷న్సీ గురించి మాట్లాడి పబ్బం గడుపుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే వంద సార్లు ఎమర్జెన్సీ గురించి మాట్లాడారని అన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
25-06-2024 మంగళవారం

# నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ శర్మను సోమవారం రోజున చిట్యాల ఎంపీటీసీ పద్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు, ఆమె వెంట భర్త నరేందర్.
తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ. చిట్యాల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- రైతు రుణమాఫీ పై ఏకగ్రీవ ఆమోదం పట్ల హర్షం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
- గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ రైతుల పక్ష పాతి అని ఎన్నికల సమయంలో రైతుల కు ఇచ్చిన పంట రుణమాఫీ పై క్యాబినెట్లో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొని ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నిరూపించుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు రైతు పంట రుణమాఫీ పై మంత్రి మండలి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపక రాజేందర్ ఆధ్వర్యంలో సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని గత ప్రభుత్వం హయాంలో విడుదల వారీగా కాకుండా ఏకకాలంలో రుణమాఫీ కాకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయడం హర్షించే విషయం అని గతంలో కూడా రైతుల కు లక్ష రూపాయల రుణమాఫీని ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విభాగం వైస్ చైర్మన్ దూడపాక శంకర్ కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ వాణిజ్య సెల్ అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్ యూత్ నాయకులు పోశాల మహేష్ సమీర్ మండల సీనియర్ నాయకులు నేరెళ్ల రాజు ఎండి జాని మామిడి నరసింహస్వామి గంధం ఓధాకర్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు రామగిరి సంపత్ బొట్ల శ్రీనివాస్ నారాగాని శ్రీధర్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కాసుల కొరకు కథనాలు, కక్కుర్తి కాంటెంట్‌లు,
# కడుపు కొట్టడమే లక్ష్యం.!?

- మరో 14 క్వారీల రాకతో, ఊపందుకున్న విష పుత్రికల ప్రచారాలు.!?
- ఓవర్ లోడ్ అదనపు బకెట్, లేకుంటే ఇసుక క్వారీలు బంద్, ప్రధాన కారణం తెలవక ఉపాధికి కాటేసి అక్షరాలు.!?
- ఓవర్ లోడ్ పేరుతో ఆపిన లారీలను, ఐదు రోజుల తర్వాత కాంటా పెడితే తెలుస్తుంది వాస్తవం.!?
- ఇసుక క్వారీల వద్ద మీడియాకు పని ఏమిటి, విష పుత్రికల పేరుతో పదుల సంఖ్యల్లో వెళ్లడం ఎందుకు.!?
- సమస్యలే లేనట్టు ఇసుక రవానే ప్రధాన సమస్య, తెల్లారితే విష పుత్రికల పేరుతో ఇసుక క్వారీల వద్ద ఫోజులు.!?
- అదనపు బకెట్ ఓవర్ లోడ్ వాస్తవమే, టి ఎస్ ఎం డి సి స్పందించాల్సిన అవసరం ఉందా.!?
- క్వారీలే కాదు,ఇసుక, అధికారులు అంతా గత ప్రభుత్వం నియమించిన వారే, అప్పుడు లేని అక్రమాలు అదనపు బకెట్లు, ఇప్పుడు ఏలా వచ్చాయి.
- ప్రభుత్వం మాన్యువల్ పద్ధతి ప్రవేశపెట్టడమే విష పుత్రికలకు పాపంగా మారి, విషం చిమ్ముతున్నాయి.!?
- విషపుత్రికల విష ప్రచారాలు నమ్మి మా పొట్ట కొట్టదు, అధికారులను వేడుకుంటున్న మండల ప్రజలు.



**మహాదేవపూర్– నేటిధాత్రి:**
ఇసుక రవాణా గోదావరి ప్రాంతం నుండి గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా తరలిస్తున్న క్రమంలో ఇసుక పేరు పో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం వార్తల్లోకి వస్తుంది. ఇసుక రవాణా తో మండలంలోని సుమారు 20వేల జనాభా కు ఉపాధి కలుగుతుంది. ప్రస్తుతం కేవలం 5 ఇసుక క్వారీలు కాళేశ్వరం పరిధిలో కొన సాగడంతో అన్నారం తోపాటు పలుకుల గ్రామాలకు చెందిన సుమారు 3 వేల గ్రామస్తులకు ఉపాధి పొందుతున్నారు. అమాయక ప్రజలను ఉపాధి నుండి దూరం చేసి, ఇసుక క్వారీలను మూసివేయుటకు కంకణం కట్టుకున్న 'విష పుత్రికల' కాసుల కథనాలకు, కక్కుర్తి కాంటెంట్లకు కుదువ లేకుండా పోయింది. గత ప్రభుత్వం 2016 లో మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో 40 ఇసుక రీచులను ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు మండలానికి సంబంధించిన 30 వేల జనాభా తో పాటు ఇతర మండలాలకు సంబంధించిన ప్రజలకు పెద్ద మొత్తంలో ఉపాధి పొందారు, కానీ అన్నాడు కూడా విష పుత్రికలు మాత్రం అక్రమ ఇసుక రవాణా అదనపు బకెట్లు ఓవర్ లోడ్ పేరుతో కక్కుర్తి కాంటెంట్లను ప్రచురించి, స్థానిక నాయకుల ప్రోత్సాహంతో మరింత రెచ్చిపోయి, ఇసుక రవాణాకు మాఫియా పేరు పెట్టి విషం చిమ్మడంతో గుత్తేదారులు తట్టుకోలేక ఇసుక రీచ్ లను వదిలిపెట్టి వెళ్లిపోవడం కూడా జరిగింది.
కాళేశ్వరం పరిధిలో 8 ఇసుక క్వారీలు సుమారు రెండు సంవత్సరాల వరకు పదుల సంఖ్యలో కూడా లారీల్లో ఇసుక రవాణా చేయలేక, లోడింగ్ చేసి పొక్లెయిన్ మిషన్లను సైతం వెనక్కి పంపించి సూపర్వైజర్లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో, గుత్తి దారులు ఒడ్డుపై వేసిన ఇసుకను సంవత్సరాలుగా వదిలిపెట్టి వెళ్లడం జరిగింది. పెద్ద మొత్తంలో మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతం లారీలతో కిటకిటలాడుతూ వేల మండల ప్రజలకు ఉపాధి అందించే ఇసుక క్వారీలు మూతపడడంతో, 2019 నుండి 2023 వరకు మండల ప్రజలకు, ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇసుక రీచ్ ల నిర్వహణకు అందించిన పొలాలు, చేడ్లు, ఖవులు, ఇవ్వలేని పరిస్తితులు,మరోవైపు తుఫాన్, వైరస్ ప్రభావాలకు పంట పొలాలు గుర్రై పంట రాబడి లేక,పెట్టుబడి తెచ్చిన వడ్డీ కట్టలేక పూట తిండికి లేని పరిస్థితిగా మారిన సందర్భాలు ఉన్నాయి. కానీ విష పుత్రికలకు మాత్రం ఏలాంటి ఇబ్బంది కలగలేదు, మండల పేద ప్రజలకు సంబంధించిన అవస్థలు కనబడలేదు, ఇసుక రీచుల మూసివేత వేల ప్రజలకు పోట్ట కొట్టింది, అన్న కథనాలు ఏ విష పుత్రిక ప్రచురించలేదు, పేద ప్రజలకు ఎవరు దిక్కు అనే విషయానికొస్తే, ఆ సృష్టికర్త తన ప్రజలను ఆదుకొనడంలో వెనకాడడు అన్నడ్ సత్యం గా మారింది.
రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు, గత ప్రభుత్వంలో టెండర్ వేసిన పలిమెల మండలానికి కలుపుకొని మేడిగడ్డ గోదావరి కి ఆనుకొని 8 ఇసుక క్వారీల ప్రారంభం, అన్నారం సరస్వతి బ్యారేజ్ ఆనుకొని ఎక్కువ ఇసుకను స్టీమ్ పేరుతో ఇసుక రవాణాకు క్వారీని ఏర్పాటు చేయడం, కాళేశ్వరం పరిధిలోని మూడు ఇసుక క్వారీలు ఇసుక రవాణాలో పుంజుకోవడంతో, ఆయా గ్రామాల ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపాధి పొందడం ప్రారంభమైంది. ఇంకేముంది విష పుత్రిక కండ్లల్లో లారీల రవాణా ను చూసి తట్టుకోలేకపోయాయి, కాసుల కొరకు కథనాలు, కక్కుర్తి కాంటెంట్ల ట్ లతో విషం జల్లడం ప్రారంభించాయి. ఉదయించడమే ఆలస్యం ఏ సామాజిక మాధ్యమంలో చూసిన ఫలానా విష పుత్రిక పేరుతో, ఆగని ఇసుక మాఫియా, వేల రూపాయలు తీసుకొని అదనపు బకెట్లు, ఓవర్ లోడ్ తో రహదారులు చెడిపోతున్నాయి, పకృతి సంపద కొల్లగొడుతున్నారు, అంటూ విషం కక్కుతూ మండలానికి చెందిన పేద ప్రజల ఉపాధి పై పుట్టగొట్టే లక్ష్యంగా విష పుత్రికల ప్రచారం జోరుగా సాగడం ఒకవైపు అయితే, ప్రభుత్వం మేడిగడ్డ పరిధిలో ని 14 బ్లాక్ ల వద్ద ఉన్న భారీ ఇసుకను తరలించుటకు మరో 14 ఇసుక రీచులను ప్రారంభం కొరకు టి ఎస్ ఎం డి సి టెండరు ఖరారు చేయడంతో, విష పుత్రికలు ఇప్పటినుండే గుత్తేదారులకు తమ గుప్పిట్లో పెట్టుకొనుటకు విషం చిమ్మడంలో వెనకడుగు వేయడం లేదు, గత కొద్ది క్రితం పలిమేల మండలంలోని ఇసుక రుచుల గుత్తేదారులు, విష పుత్రికల అరాచకాలకు గుత్తేదారులు గ్రామాల్లో ఇసుక రీచులకు వదిలిపెట్టి వేళ్ళు తాము అని చెప్పిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఇలాంటి పరిస్థితులు ఎదురైతే మండలానికి చెందిన పేద ప్రజల ఉపాధి కి భరోసా ఇవ్వరు, విష ప్రచారాలతో పేదల పొట్ట కొట్టడం ఎంతవరకు సమంజసమని మండల ప్రజలు ప్రశ్నించక తప్పడం లేదు.
ఇసుక రీచుల నిర్వహణలో అదనపు బకెట్ లేకుంటే ఇసుక రీచ్యుల నిర్వహణ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినట్టే, ఇసుక లోడింగ్ అదనపు బకెట్ వ్యవహారం ఇసుక రీచులకు అధిక ఇసుక రవాణా తో పాటు ప్రభుత్వ ఆదాయానికి ఒక మార్గం కూడా అని చెప్పవచ్చు, ప్రస్తుతం వర్షాకాల సీజన్ లో ఇసుక రీచ్ ల వద్ద ఉన్న స్టాక్ యాడ్ ఇసుక పూర్తిగా వర్షపు నీరు అలాగే భూమిలోని తేమతో ఇసుక యొక్క వెయిట్ సాధారణ స్థితి కంటే రెండంతులు ఎక్కువగా ఉంటుంది, ఒక లారీ సుమారు 28 టన్నులు ఇసుక నిప్పుకుంటే, నీటి మతో సుమారు 32 టన్నులు వరకు ఓవర్ లోడ్ చూపెట్టడం జరుగుతుంది. సాధారణ సమయంలో కూడా 24 28 టన్నుల ఇసుక లారీల్లో నింపిన తర్వాత కూడా, వాతావరణ పరిస్థితి తో పాటు గమ్యానికి చేరుకునే వరకు 24 గంటల వ్యధిలో లారీలోని ఇసుక ఒక టన్ను సాధారణంగానే ఎగిరిపోవడం జరుగుతుంది. ఓవర్ లోడ్ పేరుతో ఆపిన ఇసుక లారీలను 24 గంటల అనంతరం తిరిగి తూకానికి పెడితే లారీల్లో ఉన్న ఇసుక వెయిట్ మాత్రం వేబిల్ కన్నా తక్కువగా సుమారు రెండు టన్నుల వరకు తగ్గిపోవడం జరుగుతుంది. పట్టణాల్లో విక్రయించే లారీల యజమానులు ఇసుక క్వారీల నుండి ఇసుక తీసుకువెళ్లే క్రమంలో అదనపు బకెట్ చేయాలని కోరడం జరుగుతుంది. ఎక్ట్ర బకెట్ ఆసరాగా చేసుకున్న విష పుత్రికలు ఇసుక మాఫియా పేరుతో ప్రచారాలు చేయడం తో అధికారులు ఇసుక రవాణా చేస్తున్న లారీలు అలాగే రీచులపై చర్యల కు సిద్ధం కావడంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి, గుత్తేదారులు ఇసుక రీచ్ లను వదిలిపెట్టడంతో విష పుత్రికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు కానీ ప్రభుత్వ ఆదాయానికి అలాగే పేద ప్రజలు ఉపాధికి దూరం కావడం మాత్రం తథ్యం.
విష పుత్రికలకు ఇసుక రీచుల వద్ద వెళ్లా వలసిన అవసరం ఏముంది, తెల్లారు తే చాలు పలనా విష పుత్రిక పేరుతో పదుల సంఖ్యలో రీచుల వద్దకు వెళ్లి పోజులు ఇవ్వడం వెనుక కారణమేమిటి, సమస్యలే లేనట్టుగా ఇసుక రవాణా ఒక ప్రధాన సమస్యగా విషం కక్కి పేద ప్రజలకు పుట్టగొట్టే ప్రయత్నం, ప్రభుత్వ ఖజానాకు ఆదాయం రాకుండా విష పుత్రికల ఈ విష ప్రచారాలు కదా, రాబోయే రోజుల్లో ఇసుక రీచులకు గుత్తేదారులు నిర్వహణకు అంగీకరించకపోతే, నష్టపోయేది ఎవరు. ప్రస్తుతం కాళేశ్వరం పరిధిలోని ఐదు ఇసుక క్వారీలు గత ప్రభుత్వం ఆమోదించిందే కదా, టీఎస్ఎండిసి అధికారులు సిబ్బంది కూడా గత ప్రభుత్వ హయాం నుండి కొనసాగుతున్నారు, అంతేకాదు, అన్నారం స్టీమ్ ఇసుక క్వారీతోపాటు కాళేశ్వరం పరిధిలోని ప్రస్తుతం నడుస్తున్న ఇసుక రీచుల్లో ఉన్నటువంటి ఇసుక కూడా గత ప్రభుత్వంలోని స్టాక్ చేయబడింది, అప్పుడు లేని అక్రమ రవాణా అదనపు బకెట్లు, ఇప్పుడు ఎలా వస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కఠిన నిర్ణయాలు, మ్యానువల్ లోడింగ్ ఏర్పాటు చేయడం, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, వేరే దారి లేకపోవడంతో ఇసుక మాఫియా అదనపు బకెట్లు అని విష పుత్రికల ప్రచారం కొనసాగిస్తున్నారని అంటున్నారు ప్రాంత ప్రజలు. అదనపు బకెట్ వ్యవహారం తో ఇసుక క్వారీలకు నష్టమా అనే విషయానికొస్తే టీఎస్ఎండిసి శాఖ అధికారులు, ఇసుక సరఫరా తో ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకొస్తున్న విషయాన్ని గమనిస్తూ లారీల యజమానులు ఇసుక రవణాలు లోడింగ్ అన్లోడింగ్ లో నష్టపోయే పరిస్థితి ఉంటే ఇసుక రవాణా జరగకపోవడం లాంటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని అదనపు బకెట్ వ్యవహారం ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అధికారులు విష పుత్రికల విష ప్రచారాలను నమ్మి ప్రభుత్వ ఖజానాకు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధికి దూరం చేసేలా నిర్ణయాలు తీసుకోవద్దని మండల ప్రజలు టిఎస్ఎండిసి ఉన్నత అధికారులకు వేడుకుంటున్నారు.

# అనాధ పిల్లల విద్యకు భరోసా, జయశంకర్ ఫౌండేషన్



**మహాదేవపూర్ –నేటిధాత్రి:**
జయశంకర్ ములుగు జిల్లాల్లో అనాధ పిల్లలకు విద్యను అందించడంలో జయశంకర్ ఫౌండేషన్ బాధ్యత తీసుకుంటుందని చైర్మన్ అయిలి మారుతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు జిల్లాల్లో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉచిత విద్యను అందించి, ఉన్నత విద్య వరకు కూడా జయశంకర్ ఫౌండేషన్ వారి బాధ్యత తీసుకుంటుందని, అనాధ పిల్లల విద్యా విషయంలో జయశంకర్ ఫౌండేషన్ కు 93910757,6809369140. నంబర్లకు పిల్లల వివరాలు తెలుపాలని చైర్మన్ అయిలి మారుతి, ఫౌండేషన్ అధ్యక్షులు సామ్రాతి పోచన్న కోరారు.

# సెంచరీ కొట్టిన టమాట

**కాస్త వెనకాల కూరగాయల ధరలు..**



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
టమాటా ధర సెంచరీ కొట్టింది కూరగాయల ధరలు కూడా కాస్త వెనకాల 80 పలుకుతున్నాయి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లోని నవాబుపేట మండల కేంద్రంలో ఆదివారం జరిగే వారంసంతలో టమాట ధర 100 పలికింది. పచ్చిమిర్చి 120 పలుకగా వంకాయ, బీరకాయ, చిక్కుడుకాయ, బెండకాయ,గోకరకాయ, దొండకాయ సైతం, 80 రూపాయల కిలో పలికింది. వారానికి సరిపడే కూరగాయలు కొనేందుకు వెళ్లినవారు టమాటా రేటు చూసి అవక్కయ్యారు. పది రకాల కూరగాయలు తీసుకెళ్దాం అని వెళ్తే అన్ని కూరగాయలు వచ్చేటట్లు లేవని, ఏదో రెండు మూడు కూరగాయలు తీసుకొని సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వారం రోజుల్లో కూరగాయ ధరలు అమాంతం పెరిగిపోయాయి. పంటల దిగుబడి లేక ధరలు పెరిగాయని రైతులు అనుకుంటున్నారు. టమాటా రేటు పెరగడంతో టమాటా రైతుల్లో సంతోషాన్ని వెలుగు చూశారు.ఏది ఏమైనా పెరిగిన కూరగాయల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి.

# కొనం పేట రోడ్డును పట్టించుకోని పాలకులు అధికారులు



**బెల్లంపల్లి, నేటిధాత్రి :**
ఎన్నో ఏండ్లుగా రహదారినిర్మాణం చేయాలనీ కోరినప్పటికీ ఎవ్వరూ పట్టించు కోవడం లేదు 3సంత్సరాల కింద ప్రదాన మంత్రి సడక్ యోజన పథకం కింద బిటి రోడ్డు మంజూరు అయ్యింది ఫారెస్ట్ అనుమతులు లేవని కాలం ఎల్ల దీశారు వ్యవది 2020నుండి 2022 వరకూ కాల పరిమితి ఉంది అది కాస్తా ఇప్పుడు కాల పరిమితి చెల్లిపోయింది ఇక రోడ్డు కాదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రస్థుత వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని డి.ఎం.ఎఫ్.టి నిధులతో రోడ్డు కు మట్టి పోశారు, మట్టి వద్దు మోరం లేదా కంకర పోయాలని గ్రామస్థులు ,యువకులు ఎంత చెప్పినా నాయకులు అధికారులు పట్టించుకో లేదు, పనులు ప్రారంభించి వెంటనే మట్టి పోశారు, ఇటీ వల కురిసిన తేలిక పాటి వర్షాలకు మట్టి బురద మయంగా మారింది కనీసం ద్విచక్ర వాహనాలు కూడా నడవ లేని పరిస్థితి, అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్య బారిన పడితే పరిస్థితి అయోమయంగా మారింది. మడల కేంద్రానికి వెళ్లలేని పరిస్థితిలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, రాళ్లు తెలిన రోడ్డు మీదనైనా ఏదో ఒకలా ప్రయాణం సాగేది, ఇప్పుడు మొత్తానికే వెళ్లకుండా చేశారని మండి పడుతున్నారు, ఇప్పుడే ఇలా ఉంటే వర్షా కాలం సీజన్ లో ముసురు పడితే పరిస్థితి ఏంటని మండి పడుతున్నారు, దాదాపు 2000 జెనాభా రాక పోకలు నిలిచినా , విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదు, ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించి కనీసం రోడ్డ పై కంకర పోసి వాహనాల రాకపోకలను కొనసాగించే లా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహం కొరకు ఆర్థిక సాయం

**కామునిపల్లి శేఖర్ రెడ్డి..**



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలంలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన కాముని పల్లి .శేఖర్ రెడ్డి ఆంజనేయ స్వామి విగ్రహం కొరకు ఆర్థిక సాయం అందించారు.. హైదరాబాద్ లోని తన స్వగృహంలో తుక్య తాండవాసులు వడ్త్యావత్ రాంచందర్ %ం/శీ% జాత్రియనాయక్ అద్వర్యం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. యన్మన్ గండ్ల గ్రామపంచాయతీ తుక్యా తాండ లో ఆంజనేయ స్వామి విగ్రహం కొరకు దాతగా అడిగిన వెంటనే తనవంతు సహాయంగా 76,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. అలాగే భవిషత్తులో నా వంతుగా ఏలాంటి సహాయం కావాలన్నా నేను ముందుండి చేయిస్తానని హమి ఇవ్వడం జరిగింది. యన్మన్ గండ్ల తుక్యాతండా కు చెందిన పెద్దలు, మరియు యువకులు అందరు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చేర్మెన్ వి. రాంచందర్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ వి సంతోష్ నాయక్,శ్రీను నాయక్,దశరథ్ నాయక్, నరేందర్ నాయక్, రామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్ ,లక్ష్మణ్, ఆశోక్ నాయాక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బేగంపేట ఎయిర్ పోర్టుకు బాంబు బెదిరింపు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్లోని బేగంపేట ఎయిర్ పోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. సోమవారం ఆగంతకుడి నుంచి సమాచారం రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్తో తనిఖీలు చేపట్టారు. తరుచూ పొలిటికల్ వీఐపీలు ఇక్కడి నుంచే ప్రయాణాలు చేస్తూ ఉంటారు. దీంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు

# ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించాలి

- ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి
- వచ్చిన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి
- జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్



**ములుగు జిల్లా, నేటిధాత్రి:**
ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి 20 ఉద్యోగాలకు సంబంధించినవి 04 2 బి హెచ్ కే 01ఇతర శాఖలకు సంబంధించినవి 20 మొత్తం 45 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ సి. హెచ్.మహేందర్ జి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరతగతిన వాటికి పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు అర్జీ దారులకు అందరికీ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎవరు అధైర్య పడకూడదని తెలిపారు జిల్లా పరిపాలన గ్రామస్థాయి వరకు చేరడం లో పంచాయతీరాజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు గ్రామాల్లో ఉండే స్థానిక వనరులను గుర్తించాలని మహిళలకు యువతకు జీవనోపాధి కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.
వరదల నేపథ్యంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు రెండు బోట్స్ వచ్చాయని వాటిని వెంటనే పరీక్షించి ట్రయల్ రన్ నిర్వహించాలని అగ్నిమాపక శాఖ అధికారులను, మండలాల వారీగా రహదారుల పరిస్థితులపై వాటి స్థితిగతులపై నివేదిక సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి , మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డి సి ఓ సర్దార్ సింగ్, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, ఎల్ డి ఎం రాజ్ కుమార్, 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
23-06-2024 మంగళవారం



# కేసీఆర్‌ను కలిసిన బోథ్ ఎమ్మెల్యే



హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ను బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాధవ్ కలిసారు. ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో సోమవారం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పలు అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే వెంట గుడిహ త్నూర్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షు లు తిరుమల్ గౌడ్ ఉన్నారు.

# శ్రవణ్ శాస్త్రికి అరుదైన గౌరవం

- ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం
- వేద జ్యోతిషంలో పరిశీలనకు దక్కిన గుర్తింపు






నెక్కొండ, నేటిధాత్రి:
వరంగల్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు ,వేద జ్యోతిష పరిశీలకులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ (శ్రవణ్ శాస్త్రి)కి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవిఎఫ్ఎ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డులు ప్రధానం చేశారు. ఈనెల 23న న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందిన సంగతి విదితమే. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్లు సంయుక్తంగా న్యూఢిల్లీ లోని ప్రఖ్యాత ఇంటర్నేషనల్ హెూటల్ రాడిసన్ బ్లూ లో నిర్వహించిన ఈ సదస్సుకు జమ్ములోని వైష్ణో దేవి సంస్థాన్ వ్యవస్థాపకులు పూనమ్ మాతాజీ ముఖ్య అతిథులుగా, ధరం గురు ఇంటర్నేషనల్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ హెచ్ ఎస్ రావత్, హీరో మోటార్స్ గ్రూపు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముంజాల్, మాజీ రక్షణ న్యాయమంత్రిత్వ శాఖాధిపతి వై కే గుప్త తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. వేద జ్యోతిష, వాస్తు, ఆధ్యాత్మిక రంగాలలో పరిశోధనలు చేసి లబ్ధ ప్రతిష్టులైన ప్రముఖులను సత్కరించగా అదే వేదికపై వేద జ్యోతిషంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న శ్రవణ్ శాస్త్రికి అవకాశం ఇచ్చి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డుతో సత్కరించారు. 2006-08 సంవత్సరంలో హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ జ్యోతిషంలో స్నాతకోత్తర డిగ్రీ అందుకున్న శ్రవణ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే వేద జ్యోతిషంపై అభిరుచితో ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తుస్తున్నారు. హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006- 08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ్ శాస్త్రి అప్పటినుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తున్నారు..వివాహ సమయం- జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించడం తో పాటు వ్యక్తిగత సమస్యలు -జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమెడీస్) అనే అంశంపై పరిశీలన సాగిస్తున్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ సోమవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఢిల్లీ వేద జ్యోతిష సమ్మేళనంలో తనకు లభించిన గుర్తింపు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, తనపై బాధ్యత మరింత పెంచిందని అన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా వేద జ్యోతిష శాస్త్రం సేవలు సామాన్య జనబాహుళ్యంలో మేలుచేకూర్చే విధంగా పనిచేయాలని, ప్రాచీన కాలం నుండి వేద జ్యోతిషం పై పలు పరిశోధనలు సాగుతున్నా యని, 2050 నాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి దీటుగా వేద జ్యోతిషం తన ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు. ఢిల్లీ వేదికలో పాల్గొనేలా తనకు అవకాశం కల్పించిన ఇంటర్నేషనల్ వేదిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఫెడరేషన్ డైరెక్టర్లు డాక్టర్ మనీష్ శర్మ, దివ్య పిళ్ళై, అల్కాశర్మలకు , వేద జ్యోతిషములో సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహిస్తున్న గురువులకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్నేషనల్ హాస్టల్ అవార్డు అందుకున్న స్టేట్ కన్స్యూమర్ సర్ కౌన్సిలర్ ప్రధాన కార్యదర్శి పురుగుపల్లి శ్రవణ్ కుమార్ ను కన్స్యూమర్ కన్ఫర్మేషన్ ఆఫ్ ఇండియా సి సి ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, దక్షిణాది రాష్ట్రాల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ పల్లెపాడు దామోదర్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగిలిచర్ల సుదర్శన్ లు అభినందించారు.

# స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతుకు పంట రుణాలు ఇవ్వాలి

- ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు
- తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత..



నర్సంపేట, నేటిధాత్రి :
ఖరీఫ్ సీజన్ లో పంట వేసిన ప్రతి రైతు కు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలని, తక్షణమే రైతు భరోసా డబ్బులను జమ చేయాలని ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుటుంబ బాబురావు డిమాండ్ చేశారు.సోమవారం అఖిలభారత రైతు సమాఖ్య ఆధ్వర్యంలో రైతులకు పంట రుణాలు రైతు భరోసా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దుగ్గొండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి ఎమ్మార్వో రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలలు గడిచిన రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలు ఎరువుల కోసం షాపుల వద్ద బారులు తీరుతున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మరోవైపు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారాలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొన్నది అన్నారు. రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పిన హామీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్టేట్ లెవెల్స్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) ఆదేశాల ను తూచా తప్పకుండా అమలు చేస్తూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు పంట రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని రైతుల ఆదుకోవాలని కోరారు. కుంటి సాకులతో రెండు లక్షల రుణమాఫీని వాయిదా వేయకుండా తక్షణమే అమలు చేయాలని బాబురావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకుడు నాగెల్లి కొంరయ్య, డివిజన్ కార్యదర్శి సింగతి మల్లికార్జున్, జిల్లా నాయకులు ఎల్లబోయిన రాజు, పేరబోయిన ఐలోని, బుడిమె సురేందర్, పి చేరాలు, మెరుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు



నడికూడ, నేటిధాత్రి:
మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున షిరిడి సాయి ట్రస్ట్ వరంగల్ ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్ ను (నీటి శుద్ధి పరికరం) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షిరిడి సాయి ట్రస్ట్ లలిత మాట్లాడుతూ వాటర్ ద్వారా మన లోపల చాలా రకమైన టువంటి వ్యాధులు వస్తున్నాయని మరి అలాంటి వ్యాధులను అరికట్టడం కోసం ఈ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వాటర్ ద్వారా తొందరగా వ్యాధులు వస్తాయనే ఉ ద్దేశంతో మేము ఈ యొక్క నీటిని శు ద్ధి చేసే పరికరాన్ని వివిధ పాఠశాలలో స్వచ్ఛందంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యంగా ఉండి మంచిగా విద్యనభ్యసించాలని ఉద్దేశంతో ఈ పరికరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య రీత్యా, ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి శుద్ధి పరికరాలను ఏర్పాటు చేస్తున్న షిరిడి సాయి ట్రస్ట్ వరంగల్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి ట్రస్ట్ లలిత,లక్ష్మీ గమ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అచ్చ సుదర్శన్, విద్యా వాలంటరీ పర్వవేణి జ్యోతి, ఐఆర్పి రమేష్, అంగన్వాడి టీచర్ నందిపాటి సంధ్య, అంగన్వాడి ఆయాలు అరుణ, సరోజన సుశీల, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి

- సీఐటీయు జిల్లా నాయకులు బొల్లం అశోక్, కొమ్ము దేవేందర్
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కీ మున్సిపల్ కార్మికుల వినతి.



తొర్రూర్, నేటిధాత్రి :
మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికు లందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్ల%శీ% అశోక్, కొమ్ము దేవేందర్ లు కోరారు, తొర్రూర్ మున్సిపాలిటీలో సిఐటియు అనుబంధ సంఘం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తిఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్. సిఐటి జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవల సిందిగా కోరారు. మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉ పసంహరించుకోవాలన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లను యధావిధిగా బిల్ కలెక్టర్ గా వసూళ్లలో నియమించాలని ఎమ్మెల్యే ను కోరారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించబోయే పి.ఆర్.సి లో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60 %ు% 63 లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్ ను ఆదేశించాలని వారు తెలిపినారు, కార్మికులు ఎదుర్కొ ంటున్న సమస్యల పైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినం దున ఎమ్మెల్యే స్పందిస్తూ, మా సమస్యలన్నీ సంపూర్ణంగా విని మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్. మున్సిపల్ వర్కర్స్నాయకులు అర్వపల్లి వెంకన్న, రాజశేఖర్, శ్రీరామ్, నరసయ్య, సోమక్క, చంద్రమ్మ, యాకమ్మ, రమ,ఎలేంద్ర, స్వరూప, రాధా, చినబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికుల సమస్యలపై 26న కలెక్టరేట్ ధర్నా..**

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారిని తక్షణం పర్మనెంట్ చేయాలని, అంతవరకు వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు, ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ నుండి కార్మికులకు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవేందర్,కాంపెల్లి శ్రీనివాస్ లు కోరారు.

# జిల్లా ఆసుపత్రిలో తనిఖీ చేసిన కలెక్టర్



నర్సంపేట, నేటిధాత్రి :
నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని వార్డులలో తిరుగుతూ పరిస్థితులను, పరిశీలించి, అందిస్తున్న సేవలను నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపాల్‌ను ఆదేశించారు. దవాఖాన నిర్వహణ కు సంబంధించిన రికార్డులు కలెక్టర్ పరిశీలించారు. హెూఅనంతరంహెూఫార్మసీని సందర్శించి మందుల స్టాక్ వివరాల రికార్డ్స్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ గోపాల్ , వైద్య కళాశాల ప్రిన్సిపల్ కిషన్ నాయక్,పలు విభాగాల డాక్టర్లు మనోజ్ లాల్ జాన్సన్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం, నేటిధాత్రి :
గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో రూ. 10లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ మైలారం గ్రామంలో రూ. 50లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ. 9లక్షలతో నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ వైస్ ఎంపీపీ వీడిదినేని అశోక్ గణపురం సొసైటీ చైర్మన్ అందమైన కుమార్ ఎంపీడీవో ఎల్ భాస్కర్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి చోట మియా ముత్యాల రాజయ్య మారగాని శ్రీనివాస్ బొచ్చు స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎంఈఓ

– యాజమాన్యాన్ని అభినందించిన మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్




జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియాన్ పాఠశాలలో నిర్వహించిన ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలకు హాజరైన 100 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ డబ్బు లేనిది అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేని నేటి సమాజంలో తక్కువ ఫీజులతో, విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ సమాజ సేవ చేస్తున్న గార్డియన్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ నూతన పోకడలకు హంగులు ఆర్భాటాలకు వెళ్లి అనవసరమైన వృధా ఖర్చులు చేస్తూ ఆర్థికంగా నష్టపోవద్దని ఇటువంటి సేవ దృక్పథంతో నడుస్తున్న సంస్థలలో చేరి మంచి వసతులు పొందా లని తెలిపారు. ఆఫీస్ పరంగా ఎటువంటి సహాయ సహకారాలు ఐనా పాఠశాలకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా పాఠశాలకు విచ్చేసిన మండల విద్యాధికారిని ఫౌండేషన్ కోఆర్డినేటర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహితి ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న వరంగల్‌లో సీఎం రేవంత్ పర్యటన



హైదరాబాద్, నేటిధాత్రి:
ఈ నెల 28న వరంగల్ నగరంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించ నున్నారు. నగరం అభివృద్ధిపై ముఖ్య మంత్రి దృష్టి సారించనున్నారు. అభి వృద్ధి పనులపై ఈనెల 28న హనుమ కొండ కలెక్టరేట్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. కూడా పరిధిలో చేపట్టబోయే అండర్ డ్రైనేజీ పనులతో పాటు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవే ర్చేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వరంగల్‌లోనే సమీక్షా సమా వేశం నిర్వహించనున్నారు.

# ప్రజలకు నీరు నిత్యవసరం వృధా చేయకుండా వాడాలి

ప్రజల మనిషి జైపూర్ ఎంపీటీసీ ఆర్ లింగస్వామి



జైపూర్, నేటిధాత్రి:
జైపూర్ మేజర్ గ్రామపంచాయతీ వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీలను కలుపుకొని గత స్థానిక ఎంపీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి బలమైన అధికార పార్టీకి చెందిన వారి మీద సుమారుగా 100 ఓట్ల మెజారిటీతో విజయం సాధించా రు. ఆ రోజు నుండి నేటి వరకు తన పరిధి మేరకు తన దృష్టికి వచ్చిన వివిధ సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యే కమైన పద్ధతిని పాటిస్తూ ఎవరిని నొప్పి ంచకుండా పనులు చేస్తూ ఉంటాడు అని ప్రజలలో ఒక గట్టి నమ్మకం ఉ ంది. గతవారం రోజుల క్రితం దుబ్బ పల్లి గ్రామానికి చెందిన ప్రజలు చాలా నీటి సమస్యతో బాధపడుతున్నామని చెప్పడంతో వెంటనే ఎంపీటీసీ కోటలో తన నిధుల నుండి అధికారులతో మాట్లాడి సోమవారం రోజున దుబ్బ పల్లి గ్రామంలో బోర్ వెల్ పనులను దగ్గరుండి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి నిద్రలే చినప్పటినుండి నిద్రపోయే వరకు నీరు చాలా అవసరం ఉంటుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వం బోర్వెల్ వేసిందని ఇష్టం వచ్చినట్లు ఉపయోగించకుండా అందరూ తమ సొంత బోర్వెల్ గా ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. తదనంతరం స్థానిక నాయకులతో అధికారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి బోరు పనులను తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ విద్యాసాగర్. ఎంపీడీవో సత్యనారాయణ వెంకట్రావుపల్లి కార్యదర్శి రమాదేవి. నాయకులు జైపూర్ ఎంపీపీ రమాదేవి జైపూర్ ఎంపీటీసీ ఆర్. లింగస్వామి మండల నాయకులు గోదరి లక్ష్మణ్ బల్మూరి అరవిందరావు నీలం శ్రీనివాస్ సమ్మయ్య దుర్గయ్య రాజం బాపు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు



కూకట్పల్లి, నేటిధాత్రి :
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వందలాదిమంది అభిమానులు, యువకులు మహిళా నాయకురాలు తదితరులు భారీ ఎత్తున సోమవా రం ఉదయం నుండి జగదీశ్వర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నల్లగండ్ల లోని ఆయన నివాసానికి వెళ్లి పుట్టినరోజు సందర్భంగా మిఠాయిని తినిపించి శాలువా బోకె లతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేసుకున్నారు. ఈ సందర్భంగా హైద ర్నగర్ 123 డివిజన్ ఫర్ ది లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్,కావూరి ప్రసాద్ వారి బృందం ఉద యం అమ్మవారి దేవాల యంలో ప్రత్యే కంగా పూజలు నిర్వ హించిన అనంతరం అన్న నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. వీరి అనంతరం హైదర్నగర్ గ్రామం నుండి సీనియర్ పాత్రికేయులు మారుతికుమార్, శ్రీనివాసరావు, జ్యూస్ వ్యాపారి మహేష్ ముదిరాజ్, అనిల్ కుమార్ (డిల్లీ) తదితరులు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య శాఖ మంత్రితో చర్చలు అసంపూర్ణం

సమ్మె యథాతథం : జూడాలు

హైదరాబాద్, నేటిధాత్రి:
నితమ డిమాండ్లను నెరవేర్చాలంటూ జూనియర్ డాక్టర్లు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో జూనియర్ డాక్టర్లు సోమవారం మధ్యాహ్నం చర్చలు నిర్వహించారు. అయితే, ఈ చర్చలు అంసపూర్తిగా ముగిశాయని జూడాలు పేర్కొన్నారు. కొన్ని ప్రతిపాదనలపై మంత్రి సానుకూలంగా స్పందించారని, మరికొన్ని ప్రతిపాదనలపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నిడాక్టర్ల భద్రత గురించి ఆలోచిస్తామని, స్టైఫండ్‌కు గ్రీన్ ఛానల్‌పై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వైద్యారోగ్య శాఖ మంత్రి చెప్పినట్లు జూనియర్ డాక్టర్లు పేర్కొన్నారు. సమ్మె కొనసాగింపుపై రాష్ట్ర స్థాయి జూడాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అప్పటి వరకు సమ్మె యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిగ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెలా స్టైఫండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్‌లకు రూ. 1.25 లక్షల గౌరవ వేతనం, మెడికల్ కాలేజీల్లో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదని, డాక్టర్లపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలనే పలు డిమాండ్లతో జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తున్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

## దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

ములుగు టౌన్ నేటి ధాత్రి

ములుగు జిల్లా. కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి. వచ్చిన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (04), 2 బి హెచ్ కే (01),ఇతర శాఖలకు సంబంధించిన వి (20), మొత్తం (45) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్లు. హెచ్.మహేందర్ జి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరతగతిన వాటికి పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీ దారులకు అందరికీ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎవరు అధైర్య పడకూడదని తెలిపారు. జిల్లా పరిపాలన గ్రామస్థాయి వరకు చేరడం లో పంచాయతీరాజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉండే స్థానిక వనరులను గుర్తించాలని , మహిళలకు యువతకు జీవనోపాధి కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వరదల నేపథ్యంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు రెండు బోట్స్ వచ్చాయని వాటిని వెంటనే పరీక్షించి ట్రయల్ రన్ నిర్వహించాలని అగ్నిమాపక శాఖ అధికారులను, మండలాల వారీగా రహదారుల పరిస్థితులపై వాటి స్థితిగతులపై నివేదిక సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి , మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డి సి ఓ సర్దార్ సింగ్, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, ఎల్ డి ఎం రాజ్ కుమార్, 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది : బండి రమేష్

- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : శేరి సతీష్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం
- రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు
- కూకట్‌పల్లి రైతు బజార్ లో హర్షం వ్యక్తం చేసిన రైతులు



కూకట్పల్లి, నేటిధాత్రి :

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కూకట్ పల్లి రైతు బజార్‌లో పాలాభిషేకం చేశారు.గత ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని మేని ఫెస్టోలో పెట్టిన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేసి ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపా యలు రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి రైతు బజార్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సురిస్థిరమ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తితే ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూ లంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.అయినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకో లేదన్నారు.నిరంతరం ప్రజల కోసం పని చేస్తు న్న కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేత లు తరచు విమర్శలు చేస్తూ ప్రజల కు దూరమవుతున్నారని ఇక ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసలైన నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యక్రమంలో పాల్గొన్నవా రు డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, రజితమ్మ,జోజమ్మ ,మేకల మైకల్,సంజీ వరావు,బాబ్జి కుమార్,రేష్మ బి బ్లాక్ అధ్యక్షురా లు,నాగమల్లేశ్వర రావు,రవికు మార్,నలిని కాంత్,శివ చౌదరి రాజేందర్,అబ్దుల్ బాకీ, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశే ఖర్, బండి సుధా, క్రిస్టఫర్, లుంగీ రాజు, శైలేష్ యాదవ్, రాజేష్ గౌడ్,అక్బర్,వెంకటేశ్వరరావు, సుందరి,రేణుక,రమ్య,పద్మావతి, నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎర్రజెండాని అంతం చేయడం ఎవరి వల్ల కాదు

## సీపీఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్

భూపాలపల్లి, నేటిధాత్రి :



ఎర్రజెండాను అంతం చేయడం ఎవరి వల్ల కాదని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్లు మార్క్స్ కాలనీ శ్రామిక భవన్లో నిర్వహిస్తున్న పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజులుగా జరుగుతున్నాయన్నారు ఈ క్లాసులకు గడప శేఖర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ పార్టీ విశిష్టత పాఠం బోధించారు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో గాని భారతదేశంలో గాని ప్రజెండాను అంతం చేయాలని అనేక మంది సామ్రాజ్యవాదులు పెట్టుబడిదారులు భూస్వాములు సంపన్నులు అనేక రకాల ప్రయత్నాలు చేశారన్నారు అయినా అంతం చేయడం ఎవరి వల్ల కాలేదని కాబోదని అన్నారు, ఎర్రజెండా పార్టీలే ప్రజా సమస్యల పరిష్కారానికి ముందు ఉంటాయని అన్నారు, బూర్జువ పార్టీలు పెట్టుబడిదారులు ప్రజల శ్రమని దోచుకుని లాభాలు ఘటిస్తున్నారని వారన్నారు. సమసమాజ స్థాపనే పార్టీ లక్ష్యం అని అందుకోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, వంగాల విజయలక్ష్మి,ఆకుదారి. రమేష్, మేకల మహేందర్ మరియు 150 మంది పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# చెల్పూర్ హనుమాన్ సాక్షిగా ప్రమాణానికి సిద్ధమా

- పొన్నం పై ఆరోపణలు చేస్తే సూర్యుడి పై ఉమ్మేసినట్లు
- కౌశిక్ రెడ్డికి ప్రణవ్ సవాల్
- పబ్లిసిటీ కోసమే మంత్రిపై కౌశిక్ రెడ్డి ఆరోపణలు
- ఆరోపణలు చేయడం కాదు ఆధారాలుంటే తీసుకురా
- గైలెన్స్ ప్రకారమే నడుచుకుంటున్నామని ఎన్టీపీసీ. స్పష్టం చేసింది.
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తాం
- మొన్న రెడ్ బుక్, నిన్న బ్లాక్ బుక్, రేపు పింక్ బుక్ పెట్టుకో
- కౌశిక్ రెడ్డి డబ్బులు వసూలు చేసినట్లు మా దగ్గర ఆధారాలు ఉన్నాయి
- రైతు రుణమాఫీ ఒక చరిత్ర



హుజురాబాద్, నేటిధాత్రి :

**బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఉద్యోగాల పేరా, ఇసుక మాఫియా, రైస్ మిల్లర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని, దానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో మంగళవారం ఉదయం 11 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్ ఆంజనేయస్వామి వద్దకు వస్తున్నామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా డబ్బులు తీసుకోలేదని వచ్చి ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ సవాల్ విసిరారు.**

సోమవారం హుజరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కౌశిక్ రెడ్డి కి హుజురాబాద్ నియోజకవర్గం లో పబ్లిసిటీ కోసమే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఫ్లై యాష్ స్కాంలో గతంలోనే కౌశిక్ రెడ్డికి సమాధానం చెప్పామని, ఇప్పటికైనా ఆధారాలు ఉంటే తీసుకొని రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లై యాష్ రవాణాలో స్కామ్ జరిగి ఉంటే ఆధారాలు మీడియా ముందుకు తీసుకురావాలి తప్పా ఆధారాలు లేకుండా నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

పొన్నం ప్రభాకర్ ఉద్యమ నాయకుడని కౌశిక్ రెడ్డి ఉద్యమ ద్రోహి అని అన్నారు. ఫ్లై యాష్ విషయంలో రోడ్డు హైవే అథారిటీ వాళ్లు టెండర్ చేసి మరి రవాణా కొనసాగిస్తున్నారని అన్నారు. నిజంగా ఓవర్ లోడ్ తో వెళితే ఎన్టీపీసీ వద్దకు వెళ్లి అధికారులను నిలదీయాలి తప్పా ఏ సంబంధం లేని మంత్రిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పిన అబద్ధమే అవుతుంది తప్ప నిజం కాదన్నారు. కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎన్ని విమర్శలు చేసిన ఆకాశం మీద ఉమ్మినట్టే అవుతుందన్నారు. ఫ్లై యాష్ విషయంలో ఎన్ టి పి సి కూడా పూర్తి ఆధారాలు ఇచ్చిందని, ఫ్లైయాష్ తరలింపు కూడా గైడ్లెన్స్ ప్రకారమే నడుస్తుందని వివరణ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వ అధికారులను బ్లాక్ బుక్ ఉందని బెదిరిస్తున్నారని, మొన్నటిదాకా రెట్ బుక్ అన్నారని ఇప్పుడు బ్లాక్ బుక్ అంటున్నారని ఇక మీద పింక్ బుక్కు కూడా దగ్గర పెట్టుకోమని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ నుంచి వెళ్లిన ఎమ్మెల్యేను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మా ఎమ్మెల్యేల చిట్టా కూడా ఉందని భవిష్యత్తులో వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి చిట్టా ఏమైనా తెలిస్తే కౌశిక్ రెడ్డి పింక్ బుక్కులో రాసుకొని ఇస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇచ్చి చర్యలకు ఆదేశించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి తీర్చమని ధీమా వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గ్యాస్ సబ్సిడీ ఉచిత కరెంటును అందిస్తున్నామని అన్నారు. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ అతి త్వరలోనే చేస్తున్నామని రుణమాఫీ ఒక చరిత్ర అవుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, సొల్లు బాబు, పూదరి రేణుక శివ, వేముల పుష్పలత, కొలిపాకా శంకర్, అఫ్సర్, తవుటం రవీందర్, కొల్లూరి కిరణ్, పుల్లూరు సదానందం, గుడెపు సారంగా పాణి, సాహెబ్ హుసేన్,సుశీల, రాధ,లావణ్య, దేశిని ఐలయ్య,తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారం చేయొద్దు

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్

జమ్మికుంట, నేటిధాత్రి :



ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న అక్రమ ఫీజు వసూళ్లపై, సెంట్రల్ సిలబస్ పేరుతో ఫీజుల దోపిడీ అనే అనేక అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధానాలు మార్చు రావాలని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వసతులను మరియు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీలు జరపాలని అధికారులకు కోరుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రైవేట్ పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకు రాకపోవడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్యను వ్యాపారంగా చేశారని మండిపడ్డారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాల ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని లేదంటే మండలంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతుల రాజకుమార్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, దేవులపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్ హత్య



మేడ్చల్ జిల్లా , నేటిధాత్రి :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. అక్రమ సంబంధం హత్య కు దారితీసింది , మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్ 42 సం"లు ఘట్కేసర్ డంపింగ్ యార్డ్ లో శవమై తెలాడు. ఈ నెల 17 న కుటుంబ సభ్యుల పిర్యాదు తో మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు. విచారణలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, నిందితులు గడ్డం మహేష్ ను హత్య చేసి ఘట్కేసర్ డంపింగ్ యార్డ్ లో పాతి పెట్టినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో 80 కేజీల గంజాయి స్వాధీనం

హైదరాబాద్, నేటిధాత్రి :



హైదరాబాద్‌లోని బాచుపల్లి చౌరస్తాలో కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీలో 4 కేజీల గంజాయి లభ్యమైంది. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు కాజీపల్లిలో ఓ ఇంటి పై ఆకస్మిక తనిఖీలు చేసి 76 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని మరో ఇద్దరు నిందితులు అయిన అంకుష్, పాషా లను అరెస్ట్ చేశారు. మొత్తంగా 22 లక్షల విలువైన 80 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

# హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్ళే ఆ రైలు రద్దు

డెస్క్, నేటిధాత్రి :



హైదరాబాద్–గుంటూరు– విశాఖ రూట్‌లో ట్రాక్ మరమ్మతు పనులు జరుగుతున్నాయి. దీంతో లింగంపల్లి నుంచి విశాఖ వెళ్లే జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. హైదరాబాద్ నుంచి విశాఖ వెళ్లాల్సిన ఈ రైలును సోమవారం నుంచి ఆగస్టు 11 వరకూ రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. తిరుపతి–విశాఖ డబుల్ డెక్కర్ రైలును ఆగస్టు 9 వరకూ రద్దు చేశారు. విశాఖ–హైదరాబాద్ వెళ్లాల్సిన జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకూ రద్దు చేశారు.

# కౌశిక్ రెడ్డికి బూడిద పంచాయితీపై ఉన్న పట్టింపు ప్రజల సమస్యలపై లేదు

## జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యాం



జమ్మికుంట, నేటిధాత్రి :

జమ్మికుంట జడ్పిటిసి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి బూడిద పంచాయితీ ముందు పెట్టుకొని పబ్బం గడుపుతున్నాడు అని వారు గుర్తు చేశారు. గత ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిస్తే 1000 కోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది వారు గుర్తు చేశారు. హామీలన్నీ గాలికి వదిలేసి కేవలం తెలంగాణ భవన్ కాలి ఉందని అక్కడ ప్రెస్ మీట్ లు పెట్టడం తప్ప హుజురాబాద్ కు చేసేది ఏం లేదని శ్రీరామ్ శ్యామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు 10 లక్షల రూపాయలకు కింద కొంతమంది లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మాత్రమే వచ్చాయని ఎన్నిసార్లు దళిత బంధు లబ్ధిదారులు అధికారులకు, నాయకులకు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం, హుజురాబాద్ నియోజ కవర్గంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ డబుల్ బెడ్ రూమ్ పథకం కింద హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట పట్టణంలో కమలాపూర్, డబల్ బెడ్ రూమ్ నిర్మాణం చేయడం జరిగింది. వాటిని ఇంతవరకు కూడా నిరుపేద కుటుంబాలకు కేటాయించ కుండా చోద్యం చూస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అప్పటి ఎమ్మెల్సీ ఇప్పుడున్న హుజురాబాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాదారులకు ఇండ్ల స్థలం కేటాయించినప్పటికీ కూడా లబ్ధిదారులకు చేరలేదని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీ లో కిక్కు లేదని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చిన కౌశిక్ రెడ్డి కేవలం ప్రెస్ మీట్ లకే పరిమిత మయ్యారని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కల్యాణ లక్ష్మి చెక్కులు పంచడంలో తప్ప గతంలో చేసింది ఏమీ లేదని వారు గుర్తు చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఈ సందర్భంగా జెడ్పిటిసి డిమాండ్ చేశాడు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కేవలం బూడిద పంచాయతీ ముందేసుకుని పబ్బం గడుపుతున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ ప్రజా సమస్యలను పట్టించుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు రెండో విడత పథకం విడుదల చేయించాలని వారికి సూటిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యల పైన స్పందించాలి తప్ప వ్యక్తిగత ఆరోపణ చేసుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం కరెక్ట్ కాదని వారి సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న సమస్యలు స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు పేదలకు పంచాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా లు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పిందని వారు హెచ్చరించారు.

# ఎమ్మార్వో లేకున్నా రిజిస్ట్రేషన్ లా?

- కంప్యూటర్ ఆపరేటర్ చేత ధరణి రిజిస్ట్రేషన్లు.
- ఎమ్మార్వో కోర్టు పనుల మీద కంప్యూటర్ ఆపరేటర్ ధరణి రిజిస్ట్రేషన్‌ల మీద.
- రెండు డివైస్లలో ధరణి రిజిస్ట్రేషన్ లాగిన్ ఎలా సాధ్యం?

తొర్రూరు (డివిజన్), నేటిధాత్రి :

స్థానిక మండల కేంద్రంలో ఉన్నటువంటి తాహసిల్దార్ కార్యాలయంలో రైతులు భూ రిజిస్ట్రేషన్ల కోసం బారులు తీరుతున్నారు. ఎమ్మార్వో వినోద్ కుమార్ ఆఫీసులో లేకున్నా కార్యాలయానికి రాకున్నా, సెలవులో ఉన్న ధరణి కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా రిజిస్ట్రేషన్ లు జరుగుతున్నాయి. ఎమ్మార్వో వినోద్ కుమార్ కార్యాలయంలో లేకున్నా డిప్యూటీ తాహసిల్దార్ కి ఇవ్వాల్సిన బాధ్యతలను కూడా విస్మరించి, నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా అన్ని తానే చెప్పినట్టే జరగాలి అన్నట్టు గుత్తాధిపత్యం ప్రదర్శిస్తున్నాడు.

### ఎమ్మార్వో వినోద్ కుమార్ వ్యవహారం పట్ల మొదటినుండే అనుమానం..

వినోద్ కుమార్ ఎంఆర్ఓ మొదటి నుండే వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన వ్యక్తి. ఏ ఒక్క ప్రజా సంఘాలు గాని ఏదైనా సమస్యతో వచ్చిన ఆ సమస్యను చెబితే పేడచెవిన పెట్టి ఎగవేసే ధోరణితో సమస్యలను పక్కదారి పట్టించే వారు అని చర్చించుకుంటున్నారు. వారికి ఏదైనా కమిషన్లు అందితే తప్ప ఏ పనులు కూడా ముట్టుకోడన్నట్టు మండలంలో రైతులు గుసగుసలాడుతున్నారు. ఎమ్మార్వో వినోద్ కుమార్ సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వ్యక్తి కాదని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

### ధరణి కంప్యూటర్ ఆపరేటర్ ఏ బాస్.

రైతులు క్రయవిక్రయ భూ రిజిస్ట్రేషన్ల కోసం ఎమ్మార్వో కార్యాలయంలోకి వచ్చిన రైతులు కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా ఎమ్మార్వో లేకుండానే ధరణి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.ఎమ్మార్వో ప్రమేయం లోనే నిజా నిజాలు తెలుసుకుని ధరణి రిజిస్ట్రేషన్లు చేయాలి కానీ దానికి విరుద్ధంగా ఎమ్మార్వో లేకున్నా ధరణి కంప్యూటర్ ఆపరేటరే అన్ని తానై రిజిస్ట్రేషన్లు జరపడం అనుమానానికి తావిస్తోంది. తహసిల్దార్ రాకున్నా ఎక్కడో ఉండి తహసిల్దార్ దగ్గర ల్యాప్టాప్ లో లాగిన్ చేసుకొని కార్యాలయంలో ధరణి కంప్యూటర్ ఆపరేటర్ ఒక్కడే ఉండి రిజిస్ట్రేషన్లు చేస్తున్నాడు. ఈ రకమైన రిజిస్ట్రేషన్లు ఎందుకు చేస్తున్నారు అని కంప్యూటర్ ఆపరేటర్ నీ వివరణ కోరితే ఎమ్మార్వో ఉదయాన్నే కార్యాలయానికి వచ్చి లాగిన్ అయ్యాడని, తదనంతరం ఎమ్మార్వో అవసరం లేదని మళ్లీ సాయంత్రానికి వస్తారని రిజిస్ట్రేషన్లు అయిపోతాయని బదులిచ్చారు.



### ఎమ్మార్వో మరియు ధరణి ఆపరేటర్ మీద చర్యలు తీసుకోవాలి : ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి నాయకుడు సురేష్ బాబు డిమాండ్.

కాసుల కోసం కక్కుర్తి పడి ఎమ్మార్వో మరియు ధరణి ఆపరేటర్లు ఇద్దరు కలిసి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయడం సిగ్గుచేటూ. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఎమ్మార్వో లేకున్నా రిజిస్ట్రేషన్లు ధరణి ఆపరేటర్ ఎలా చేస్తారని దీనిపై విచారణ జరిపించాలని సురేష్ బాబు డిమాండ్ చేశారు.

# " భూముల చెర" "నిబంధనలు పాతర"! ఎపిసోడ్-2


₹2K-cr worth TS land went private: Revanth

Demands cancellation of layout permission to Shaikpet land



## శ్మశానంలో ఇండ్లేమిటిరా!





# "మీ దుంపలెత్తగ"!!

## సర్వే నెంబర్ "327 పైకి" లో అనే పదంతో

# 3000 కోట్ల "భూ" కుంభకోణం!

- శ్మశానం కూడా వదలరా! సమాధులు తవ్వేస్తారా!
- అధికారులొచ్చారు! కూల్చినట్లు నటించారు!
- నాలుగు రేకులు తొలగించి మమ అనిపించారు!
- రియల్ వ్యాపారులకు కొమ్ము కాస్తున్నవారెవరు!
- కాసుల కక్కుర్తి కోసం దిగజారుతున్న వారెవరు?
- "శ్మశాన వాటిక ఆక్రమణకు సహకరించిన వారెవరు?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888





- "సిఎంవో" ఆదేశాలనే ధిక్కరిస్తున్నవారెవరు?
- "సిఎంవో" ఆదేశాలు బుట్ట దాఖలు చేస్తున్నారు.
- రియల్ వ్యాపారులకే సహకరిస్తున్నారు.
- అమ్మవారి గుడి స్థలంలో ఇదే చేస్తున్నారు.
- అక్కడ కూడా రియల్ కే లొంగిపోతున్నారు.
- గుడి స్థలం పార్క్‌గా మారుస్తుంటే గుడ్లప్పగించి చూస్తున్నారు.
- ప్రభుత్వ స్థలాలు ప్రైవేటు పరానికి సహకరిస్తున్నారు.
- పాపం మూటగట్టుకుంటారు.
- ముడుపులు కోసం ఆశపడుతున్నారు.
- అమ్మ వారి పూజలకే స్థలం లేకుండా చేస్తున్నారు.
- 7వందల ఏళ్లుగా సాగుతున్న జాతరకు జాగ లేకుండా చేస్తున్నారు.
- అమ్మ వారికి బోనాలు సమర్పించేందుకు స్థలం లేకుండా చేశారు.

**హైదరాబాద్,నేటిధాత్రి:**

మీ దుంపల్‌తెగ...ఇదేం దిక్కుమాలిన వ్యాపారం..రా నాయనా? స్మశానాలను కూడా వదలరా? అక్కడ కూడా ఆత్మలకు ప్రశాంతత లేకుండా చేస్తారా? అక్కడ బిల్డింగులు కట్టి, ఆ కుటుంబాలతో దెయ్యాలను కుటుంబ సభ్యులు చేస్తారా? ఎక్కడ దాపురించారురా? వ్యాపారం పేరుతో ఏదైనా చేస్తారా? సంపాదన కోసం ఆత్మలను కూడా వాడుకుంటారా? ఇంత దిక్కుమాలిన వ్యాపారం ఎదీ వుండదేమో? ఎక్కడా వుండదేమో? వ్యాపారం అంటే రియల్ వ్యాపారం తప్ప తెలంగాణలో మరొకటి కనిపించడం లేదు. రియల్ వ్యాపారం అంటే కబ్జాలు లేకుండా ఎక్కడా వ్యాపారం సాగడం లేదంటే అతిశయోక్తి కాదు. అందులోనూ అసైన్డ్ ల్యాండ్‌లు వదిలిపెట్టరు. చెరువు శిఖాలను వదిలేయరు. ఆఖరుకు చెరువులనే వదిలేయడం లేదు. అని నిన్నటిదాక చెప్పుకునేవాళ్లు. కాని ఇప్పుడు రియల్ వ్యాపారంలోకి శ్మశానాలు కూడా చేరిపోయాయి. ఊరన్న తర్వాత స్మశానం వుండాలి. పట్నమన్న తర్వాత వైకుంఠ దామాలు కనిపించాలి. కాని వాటిని కనిపించకుండా చేయడమే రియల్ వ్యాపారంలో ఒక భాగమైపోయింది. ఒకప్పుడు స్మశాన వాటికల ముందు నుంచి వెళ్లాలంటేనే జనం భయపడేవారు. అలాంటి ప్రజలను ఏకంగా వారికి తెలియకుండా, మోసం చేస్తూ స్మశానాలును కబ్జాపెట్టేవాళ్లు, వాటి ఆనవాళ్లు లేకుండా చేసిన అంతస్థులు కట్టేస్తున్నారు. దర్జాగా అమ్మేస్తున్నారు. కొనుకున్నవారికి ముందు తెలికపోయినా, తర్వాత తెలిసినా చేసేదేమీ వుండదు. మోసమోయిన తర్వాత మొర ఎవరూ ఆలకించరు.

### ఇంతకీ ఏం జరిగింది:

అది షేక్ పేట..ఓ ముప్పై ఎకరాల ప్రభుత్వ స్థలం. దానిని ఆనుకొని కొన్ని శతాబ్దాలుగా స్మశాన వాటిక వుంది. అనాదిగా అక్కడ చనిపోయిన వారి దహన సంస్కారాలు చేస్తుంటారు. సమాధాలు నిర్మించారు. సంప్రదాయాల ప్రకారం అక్కడ సమాధులు వున్నవారి బంధువులు ఏటా అక్కడికి చేరుకొని వారి ఆత్మలకు శాంతి చేకూర్చుతుంటారు. వారి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటారు. ఆ కుటుంబ సభ్యులు లేని లోటును అలా తీర్చుకుంటారు. కాని ఇప్పుడు వారికి ఆ అవకాశం కూడా లేకుండా సుమారు రెండు లక్షలకు పైగా జనాలు నివాసముండే షేక్ పేట ప్రాంతంలో వున్న ఏకైక స్మశాన వాటికను కబ్జారాయుళ్లు ఆక్రమించేసుకున్నారు. అందుకు ప్రభుత్వ పెద్దలు సహకరించారు. అధికారులు అండగా నిలిచారు. అక్రమమైనా అన్ని అనుమతులిచ్చారు. దగ్గరుండి అన్ని సౌకర్యాలు చూసుకున్నారు. కాగితాలు చేతిలోపెట్టి సాగనంపారు. ఇక కబ్జా చేసిన వాళ్లు ఊరుకుంటారా? రాత్రికి రాత్రి ఆ స్థలం చుట్టూ రేకులు ఏర్పాటు చేశారు. లోపల సమాధులు తవ్వే కార్యక్రమం పెట్టుకున్నారు. ఈ విషయం ఆనోట ఈనోట ప్రచారం జరిగింది. కొంత మంది స్థానికులు నేటిధాత్రికి సమాచారం అందించారు. దాంతో నేటిధాత్రి సమాచార సేకరణ చేపడితే విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. ఒక రకంగా స్మశానం అంటే కూడా ఒక పవిత్రమైన స్థలమే. కాని అది చనిపోయిన వారు శాశ్వత నిద్రలో వుండే స్థలం. ఆ స్థలం వైపు కన్నెత్తి చూడాలంటేనే చాలా మంది భయపడుతుంటారు. కాని కబ్జారాయుళ్లు గుళ్లనే మింగేస్తున్నారు. స్మశానాలు మాకో లెక్క అని వాటిని కూడా రియల్ వ్యాపారంలో పెట్టేస్తున్నారు. ఈ విషయం మీడియాలో వార్తగా మారింది. నేటిధాత్రి స్మశానం కబ్జా చేయడం ఏమిటి? అధికారులు ఏం చేస్తున్నారని ఆరా తీసింది? దాంతో అధికారులు రంగ ప్రవేశం చేశారు..ఇక్కడ మరో జరిగిన విషయం మరింత విచిత్రం. జూబ్లిహిల్స్ మహా ప్రస్తానం అభివృద్దికోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిన సమయంలోనే, షేక్ పేటలోని 5 ఎకరాల, 20 గుంటల స్మశాన వాటిక అభివృద్దికోసం కూడా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కాని ఈ రియల్ వ్యాపారులు అక్కడ అభివృద్ధిపనులు జరకుండా మేనేజ్ చేసుకున్నారు. నిధులు విడుదలను అడ్డుకున్నారు. ఈ స్మశాన వాటికకు ప్రభుత్వం నిదులు ఇచ్చి, అభివృద్ది చేస్తే, మిగత 327పైకిలోని మిగతా భూమి అంతా ప్రభుత్వ స్థలం అని తెలిసిపోతుందని తెలివిగా మున్సిపల్ అధికారుల సహాకారంలో వాటిని అడ్డుకున్నాడు. అక్కడ పనులు జరగకుండా చూసుకున్నాడు. ఇప్పుడు అదును చూసి ఆ స్థలం చుట్టూ రేకుల కంచె వేశారు. సమాధులను తవ్వే కార్యక్రమం పెట్టుకున్నారు. ఇదీ అసలు సంగతి.

### మా పని మేం చేస్తున్నాం..అని మమ అనిపించారు:

సహజంగా అధికారులకు ఏదైనా సమాచారం అందితేనే వెంటనే స్పందిస్తారు. కాని మన అధికారులు అలా కాదు. కొంత మంది అదికారులు తమ పై అదికారులకన్నా, రియల్ వ్యాపారులు చెప్పినట్లే చేస్తుంటారు. అందుకు ఈ షేక్‌పేటలో జరుగుతున్న వ్యహహారమే నిదర్శనం. స్మశాన వాటిక కబ్జా విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలుసు. ఎందుకంటే ఆయన ప్రతిపక్షంలో వున్నప్పుడు ఆ స్థలాన్ని పరిశీలించారు. ఇది ప్రభుత్వ భూమి అని గతంలోనే ప్రకటించారు. ప్రభుత్వభూమిని గత పాలక పెద్దలు ప్రైవేటు వ్యక్తులు ఇవ్వడాన్ని తప్పు పట్టారు. దాంతో ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్థలంలో ఎలాంటి వివాదాలు వుండకూడదన్నారు. అక్కడ ఎలాంటి నిర్మాణాలకు అనుమతులివ్వొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు అధికారులను హెచ్చరించారు. కాని కింది స్థాయి అదికారులు సిఎంవో అదికారుల హెచ్చరికలు కూడా బేకాతరు చేశారు. స్మశాన వాటికలో నిర్మాణాలకు అనుమతులిచ్చారు. దాంతో కబ్జా రాయుళ్లు అక్కడ చకచకా పనులు మొదలు పెట్టారు. కాని నేటిధాత్రి వదిలిపెట్టలేదు. దాంతో అధికారులు కొంత ఒత్తిడికి లోనైనట్లు నటించి, అటు స్వామి కార్యం, ఇటు స్వకారం జరినట్లుగా ఫోటోలు మీడియాకు విడుదల చేశారు. రేకులను తొలగించినట్లు మీడియాకు ఫోటోలు వదిరారు. మీడియా కూడా నిజమే అనుకున్నది. కాని నేటిధాత్రికి అనుమానమొచ్చింది. రేకులు తొలగిస్తే మొత్తం రేకులు తొలగించిన ఫోటోలు రావాలి. కాని సగం రేకులు కూల్చి, మిగతా వాటిని ఎలా వుండనిచ్చారన్నదానిపై ఆరా తీసింది. దాంతో అసలు విషయం వెలుగు చూసింది. కూల్చేస్తున్నామా..అంటే అవును అనిపించుకునేలా మమ అనిపించారు. నాలుగు రేకులు కూల్చి వేసిన ఫోటోలు పంపించారు. కాని అధికారులకు కూడా ఆ రేకులు కూల్చేసేందుకు మనసు రాలేదు. కబ్జా దారుల నుంచి అప్పటికే ముట్టాల్సినంత ముట్టింది. అలా మడుపులు తీసుకున్న తర్వాత రియల్ వ్యాపారులకు న్యాయం చేయాలి. అందువల్ల ఇలా కానిచ్చారు. పని చేశామని మరిపించారు. అదే మాజీ మంత్రి మల్లారెడ్డి లాంటి వారి పెద్ద పెద్ద బిల్డింగులు ఒక్క పూటలో కూల్చినప్పుడు, ఇక్కడ స్మశాన వాటిక కబ్జాను అదికారులు ఎందుకు అడ్డుకోవడం లేదు. మొత్తం రేకులు ఎందుకు కూల్చేయలేదు? అసలు తిరకాసు ఇక్కడే వుంది. కాసులకు అమ్ముడుపోయి తేలుకుట్టినట్లు వ్యవహరించాల్సి వస్తోంది.

### స్మశానమే కాదు..గుడి స్థలం కూడా మింగేస్తుంటే చూస్తున్నారు:

ఈ పక్క స్మశాన వాటిక వుంటే అదే సర్వేనెంబర్ 327 పైకి అనే దాంట్లో ఓ గట్టు వుంది. అక్కడ అమ్మవారి గుడి వుంది. గుడి ముందున్న స్థలం అమ్మవారి జాతర కోసం మూడు వందల ఏళ్లుగా ఉపయోపగపడుతోంది. ఇప్పుడు ఆ స్థలంపై కూడా రియల్ వ్యాపారుల కన్ను పడింది. గుడి ముందున్నస్థలం కూడా కొట్టేయడానికి అదికారుల సహకారం పూర్తి స్థాయిలో ఉపయోగపడింది. కాకపోతే ప్రజల నుంచి వ్యతిరేక ఎదురౌతుందని తెలిసి రియల్ వ్యాపారి ఎంత ఉదారంగా ఓ 1700 గజాల స్థలం పార్కుకోసం కేటాయించినట్లు ప్రకటించబడింది. ఎవరి భూమి? ఎవరు దానం చేస్తున్నారు? ఎవరి దానమిస్తున్నారు? ఎవరిని ఉద్ధరించాలని ఇచ్చామంటున్నారు? ఆ స్థలం అమ్మవారు స్వయంగా వెలిసిన మూర్తి. అక్కడ సుమారు మూడు దశాబ్ధాలకు పైగా అమ్మవారు పూజలందుకుంటున్నారు. అసలే బోనాల జాతర మొదలయ్యే సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో పెద్దఎత్తున నగర ప్రజలు ప్రతి ఇంటిలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా చేసుకుంటారు. నగరంలో ప్రతి ఏడాది బోనాల పండుగ జరగడం కూడా అనాదిగా వస్తున్న ఆనవాయితీ. అలాగే ఇక్కడ కూడా అమ్మవారు కొన్ని లక్షల కుటుంబాలకు ఇల వేల్పు. అయినా రియల్ వ్యాపారులు భరి తెగించి అమ్మవారికి నిత్య కైంకర్యాలు అందకుండా, దీప దూప నైవేద్యాలతో పూజలు జరక్కుండా చేసేందుకు, అక్కడ రియల్ వ్యాపారం చేసి, అమ్మవారి భూమిని ఆక్రమించేసుకున్నారు. అసలు అమ్మవారి గుడి స్థలం ఆక్రమించడం తప్పు...నేరం. అలాంటి వారిని అడ్డుకోవాల్సిన అదికారులు వారికి సహకరించడం కూడా నేరం. కాని అధికారులు విచ్చలవిడి తనానికి, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారు. అందుకే నిత్యం తెలంగాణలో ఎంత మంది అధికారులు పట్టుపడుతున్నా వారిలో భయం లేదు. కారణం తన జీవితంలో జీతంతో వచ్చే సంపాదనకు కొన్ని రెట్లు ఇప్పటికే సంపాదించుకున్నారు. అధికారులు కూడా కోట్లకు పడగలెత్తారు. దాంతో ఉద్యోగం ఊడుతుందన్న భయం లేదు. వచ్చేదంతా లాభమే అన్నట్లు, ఒక వేళ కొలువు పోయినా, మళ్లీ తెచ్చుకునే రాచ మార్గాలున్నాయన్న తెగింపుతో కూడా ఇలాంటి అక్రమ వ్యాపారాలకు సహకరిస్తున్నారు. ప్రతిపలాలు తీసుకుంటున్నారు. వాటి ముందు జీతాలు దిగదుడుపు చేసుకుంటున్నారు. ఒక్కసారిగా వచ్చే ముడుపులతో విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నారు. ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. పాలక పెద్దల ఆశీస్సులు కూడా ఇలాంటి వారికే వుండడంతో కొందరు అదికారులు రెచ్చిపోతున్నారు. నిత్య సంపాదనలకు ఎగబడుతున్నారు. అక్రమ వ్యాపారులకు తోడుగా నిలుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుంటే దీని వెనక వున్న అక్రమ వ్యాపారులే కాదు, తిమింగలాలు కూడా బైటకు వస్తాయి. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా వుంటాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999